TRUTH CENTERED TRANSFORMATION

MODULE 3



# దేవుని సత్యాన్ని, సాతాను అబద్ధాలను అర్థం చేసుకోవడం

# ఉపాధ్యాయ సహకారి

సత్యం కేంద్రంగా రూపాంతరం – కరదీపిక 3;3: దేవుని సత్యాలను, సాతాను అబద్ధాలను అర్థం చేసుకోవడం కాపీరైట్ లీ 2012 రికన్సైల్డ్ వర్ల్డ్, ఫినిక్స్, అరిజోనా, అమెరికా, www.reconciledworld.org

క్రియేటివ్ కామన్స్ అట్రిబ్యూషన్–షేర్ఎలైక్ 3.0 లైసెన్స్ నిబంధనలకు లోబడి ఈ పుస్తకం అందుబాటులో ఉంది. ఈ క్రింద ఇచ్చిన షరతులతో ఈ పుస్తకాలను మీరు నకలు చేసి, పంచడానికి అనుమతి ఇస్తున్నాము:

**ఆపాదన** – ఈ వాక్యముతో ఈ పుస్తకాన్ని/దీనిలోని అంశాలను మీరు ఆపాదించవచ్చు: కాపీరైట్ లీ 2012. క్రియేటివ్ కామన్స్ అట్రిబ్యూషన్–షేర్ఎలైక్ 3.0 లైసెన్స్ నిబంధనలకు లోబడి, రికన్సైల్డ్ వర్ల్డ్ (www.reconciledworld.org) వారి ద్వారా ప్రచురించబడిరది. మరింత సమాచారం కోసం www.creativecommons.orgచూడండి.

**వ్యాపారేతర వినియోగం కోసం** – ఈ పుస్తకాన్ని వ్యాపారార్థం ఉపయోగించరాదు.

ఈ పుస్తకాన్ని/పుస్తకాలను అనువదించుటకు మీరు ఆసక్తి చూపితే, దయచేసి info@tctprogram.org సంప్రదించండి.

ప్రత్యేకంగా సూచించకపోతే, ఇందులోని లేఖనాలన్నీ బైబిల్ సొసైటీవారి పరిశుద్ధ గ్రంథం, పాత అనువాదం నుండి స్వీకరించాము.

# మీరు ఆరంభించడానికి ముందు

## ఒక పాఠాన్ని బోధించడానికి సిద్ధపాటు

1. **ఉపాధ్యాయుని మార్గదర్శి**నిని సాధ్యమైతే అనేకసార్లు జాగ్రత్తగా చదవండి. ముఖ్యమైన విషయాలు మీకు జ్ఞాపకం ఉండేలా పేజీల పక్కన నోట్సు రాసుకోండి లేదా ఆ విషయాల క్రింద గీత గీసుకోండి లేదా హైలైట్ చేసుకోండి.
2. ఆ పాఠం ద్వారా విద్యార్థులు ఏమి నేర్చుకోవాలో అనేది మీకు తెలియడానికి, దానిలోని **ముఖ్యమైన ఆలోచన**లు/విషయాలకోసం చూడండి.
3. **వాక్య భాగాలు** అన్నీ ముందుగానే చదువండి.
4. ప్రతి పాఠంలోను **అవసరమైన వస్తువులు** ఏమిటో చూచుకొని, విద్యార్థుల మార్గదర్శినిలు (చేతికిచ్చేవి) ఉన్నాయో లేదో చూచుకొని, పాఠంలో ఉపయోగించే దృశ్య సహకార పరికరాలను సిద్ధం చేయండి. పాల్గొనే ప్రతి వారికి లేక సంఘానికి లేక ప్రతి పాఠంలో సూచించినట్లు విద్యార్థి సహకారి నకళ్ళు కనీస సంఖ్యలో తీసుకోవడానికి మీరు ఎంచుకోవచ్చు. మీరు విద్యార్థి సహకారిని ఉపయోగించకపోతే, మీరు వచనాలు ప్రశ్నలను బోర్డుమీద లేక పోస్టర్ మీద రాయవచ్చు. లేక వచనాలను ప్రతి బృందంకోసం చిన్న కాగితాలపై రాయవచ్చు.
5. పాఠంలోని **ప్రతి పని** (పోషించే పాత్రలు, ఆటలు, దృశ్య సహకార పరికరాలు) మీరు బాగా ఎరిగి ఉండేలా చూచుకోండి. మీ కుటుంబంతో లేక స్నేహితులతో వాటిని మీరు అభ్యాసం చేయవచ్చు.
6. దేవుడు వారితో ఏమి మాట్లాడుతున్నాడో వినగలుగునట్లు విద్యార్థులను ఆయన సిద్ధపరచునట్లు **ప్రార్థించండి**. అన్ని అంశాలను బోధించడానికి మీకు సహాయం కోసమై కూడా ఆయనను ప్రార్థించండి. ప్రజలు మార్పు చెందడం మనం చూడాలంటే అది కేవలం దేవుని బలంద్వారా మాత్రమే సాధ్యమని గుర్తుంచుకోండి.

## ప్రభావవంతంగా బోధించడానికి సహాయపడే సూచనలు

1. మీరు వాడుకునే ప్రదేశానికి ముందుగా వచ్చి, వాడుకోబోయే అన్ని వస్తువులను సిద్ధం చేసుకోండి.
2. పాఠాలను పూర్తి చేయడానికి తొందరపడకండి. చర్చ, కార్యక్రమాలు, విశ్రాంతి సమయాలకు తగిన సమయం ఉండేలా ప్రణాళిక చేసుకోండి. ప్రజలు అర్థం చేసుకొని నేర్చుకొనే ప్రక్రియలో నిమగ్నమవ్వడానికి సమయమివ్వడం మన లక్ష్యం. అందరికీ అర్థమయ్యేంత వేగంతోనే ఒక అంశంనుండి మరొక అంశానికి వెళ్ళేటట్లు జాగ్రత్తపడండి. కొన్ని మాడ్యూల్స్ పాఠాలకోసం ఒక పూట లేకపోతే ఒక రోజంతా పట్టవచ్చు.
3. తరచుగా సమీక్షించండి. ప్రతి సెషన్‌కు ముందు తర్ఫీదులో వారు అంతవరకు నేర్చుకున్నదంతా సమీక్షించేటట్లు చూడండి. నేర్చుకున్నది గుర్తుండడానికి మరలా మరలా జ్ఞాపకం చేయడం ప్రజలకు సహాయపడుతుంది.
4. ఉపాధ్యాయుని మార్గదర్శిని, మీరు సిద్ధపరచుకొన్ని నోట్సు అనుసరించండి.
5. పాఠంలోని నాలుగు భాగాలూ ఉండేటట్లు జాగ్రత్తగా చూచుకోండి:
   - ఎ. అంశాన్ని పరిచయం చేయండి – మీరు సిద్ధపరచిన కార్యక్రమాలు వారికి అంతకు ముందున్న అనుభవాలకు తోడౌతుంది.
   - బి. కొత్త సమాచారం ఇవ్వండి – కొత్త సమాచారాన్ని పంచుకోవడానికి అనేక మార్గాలున్నాయి.
   - సి. వారు నేర్చుకున్న వాటినుండి చేయడానికి విద్యార్థులకు పని ఇవ్వండి – ఇతరులతో కలసి పనిచేయడం, ఏదైనా ఒక విషయాన్ని కనిపెట్టడం లేక ఏదొక విధానంలో కొత్త సమాచారాన్ని ఉపయోగించడంవల్ల వారు పాఠాన్ని మరింత బాగా అర్థం చేసుకోగలరు.
   - డి. పాఠాన్ని వారి జీవితాలతో జతచేయండి – తమ జీవితాలలో వారు నేర్చుకున్న కొత్త సమాచారాన్ని ఏ నిర్దిష్టమైన విధానాలలో అన్వయించుకుంటారో విద్యార్థులు నిర్ణయించుకోవడానికి సహాయపడే దశ ఇది. నేర్చుకొని అన్వయించుకోకుండా ఉండడం ఎలాంటి మార్పును తీసుకురాదు. అది అసలు ఉపయోగపడదు.

6. నిర్వాహకులను పెంపొందించే తర్ఫీదులో మీకు నేర్పిన 'పెద్దలకు నేర్పించే నియమాలు', ఇంకా మిగిలిన నైపుణ్యాలను సమీక్షించుకోండి.
   - ఎ. స్పష్టమైన నిర్దేశాలను ఇవ్వండి.
   - బి. అవును/కాదు అనే జవాబులు కాకుండా వివరణ చెప్పాల్సివచ్చే ప్రశ్నలు ఎక్కువగా అడగండి.
   - సి. వారు పాల్గొన్నందుకు కృతజ్ఞతలు చెప్పండి.
   - డి. కనుగొనడం ద్వారా వారు మెరుగ్గా నేర్చుకునే విషయాలనుగూర్చి వారికి చెప్పకండి.
   - ఇ. వారికి అప్పటికే తెలిసిన విషయాలనుండి నేర్పుతూ, వారి అనుభవాలను గుర్తించండి.
   - ఎఫ్. ఓపికగా ఉండండి. ప్రజలు స్పందించేవరకు ఎదురుచూడండి.
7. చర్చలలో ప్రతి ఒక్కరూ పాల్గొనేటట్లు, పంచుకొనేటట్లు, తమవంతు చెప్పేందుకు ప్రోత్సహించండి. కొంచెం సిగ్గుపడేవారికి వారిని ఇబ్బందిపెట్టకుండా సున్నితంగా ప్రోత్సహించే మార్గాలను వెదకండి.
8. మీకు, విద్యార్థులకు కొత్త విషయాలను దేవుడు బయల్పరచునట్లు రోజంతా ప్రార్థిస్తూ ఉండండి.

## ఈ ఉపాధ్యాయుని సహకారిని ఎలా వాడాలి?

1. **ముఖ్యమైన తలంపులు, వస్తువులు**: ప్రతి పాఠం ఈ భాగంతో ఆరంభమౌతుంది.
   - ఎ. **ముఖ్యమైన తలంపులు** – ఇవి ప్రతి పాఠం పూర్తయ్యేసరికి విద్యార్థి స్పష్టంగా అర్థం చేసుకోవలసిన అతి ముఖ్యమైన ఆలోచనలు. ప్రతి పాఠం పూర్తయిన తర్వాత విద్యార్థులు ఈ తలంపులను అర్థం చేసుకున్నారో లేదో జాగ్రత్తగా చూచి, పాఠాన్ని సమీక్షించడానికి సమయం తీసుకోండి.
   - బి. **వస్తువులు** – అవసరమైన నిర్దిష్ట వస్తువులు ప్రతి పాఠానికి జాబితాగా ఇవ్వబడ్డాయి.
     - i. **దృశ్య సహకారులు** – ఇలా కనిపిస్తుంది. ఇవి ముందే ప్రింట్ చేసుకోవాలి.
     - ii. పెద్ద బృందంతో పోస్టర్ పేపర్, వైట్ బోర్డు, బ్లాక్‌బోర్డు వాడండి.
     - iii. విద్యార్థి సహకారులు ఇవ్వడం మీ ఎంపిక. విద్యార్థి పుస్తకంలోని పేజీలు ఉన్న ఏ పాఠంలోని భాగమైనా వి. స. అనే విధంగా ఉపాధ్యాయుని సహకారిలో గుర్తించబడ్డాయి.
2. **నిర్వాహకునికి సూచనలు**: తర్ఫీదును చక్కగా నడిపించడానికి మీకు ప్రత్యేకమైన సూచనలు ఉన్నాయి. వీటిని మీరు విద్యార్థులతో చెప్పకూడదు. చర్చలు, కార్యక్రమాలను నడిపించడానికి వీటిని మీరు ముందుగా చదివి సిద్ధపడాలి. కొన్ని ప్రశ్నలకు ఇచ్చిన జవాబులలో కొన్ని వంగివున్న అక్షరాలుగా (ఇటాలిక్స్)కనిపిస్తాయి. అవి ఉపదేశకునిగా మీరు విద్యార్థులకు ఏ ఆలోచనలను నొక్కి చెప్పాలో మీకు తెలియజేస్తాయి.
3. **సమయపాలన, పాఠం జరిగే వేగాన్ని నిర్వహించడం**: ప్రతి పాఠానికి సమయం ఇంత అని ఇవ్వలేదు.
   - ఎ. పాఠంలోని తలంపులను నేర్చుకోవడానికి ఎంత సమయం కావాలంటే అంత సమయం తీసుకోండి. నియమిత సమయంలో పాఠం పూర్తి చేయడంకంటే విద్యార్థులు ఏమి నేర్చుకుంటున్నారు అనేదే విలువైనది.
   - బి. బోధించేవారు ధ్యానములతో, సాక్ష్యాలు పంచుకోవడంతో, వారికి సమస్యలేమైనా ఉంటే వాటిగురించి చర్చించడానికి, కలసి ప్రార్థించడానికి సమయం ఉండేటట్లు జ్ఞాపకం ఉంచుకోండి.

# పాఠం 1: మనం రూపాంతరం పొందుతున్నామా?

**ముఖ్యమైన తలంపు**

క్రైస్తవులముగా మనం దేవునికి విధేయతలో నడుస్తుండగా మన జీవితాలు మారుతూ ఉంటాయి.

**అవసరమైన వస్తువులు**

1. విధ్యార్థి సహకారి ఇస్తే ఇవ్వవచ్చు వి. స.

   ఎ. దేవుని నియమాలు

## పరిచయం

---

*నిర్వాహకునికి సూచనలు: ఈ కింది కథలు చదవండి.*

### కథ 1: పాస్టరుగారి భార్య

దక్షిణాసియాలో దేవుని ప్రేమించి, తన సమాజానికి సేవచేయాలనే కోరికగల ఒక పాస్టరుగారి భార్య ఉంది. తన పొరుగువారికి సహాయం చేయడంకోసం ఆమె గర్భస్రావాలు చేసేది. 'ఒక స్త్రీకి 8మంది పిల్లలు పుట్టి వాళ్ళను పోషించలేకపోతూ ఉంటే, 9వ బిడ్డ పుట్టకుండా గర్భస్రావం చేయడం సహాయం చేసినట్లు కాదా?' అని ఆమె వాదిస్తుంది.

### కథ 2: అమెరికాలోని ఒక పట్టణం

అమెరికా దేశంలోని తూర్పు సెయింట్ లూయిా పట్టణలో 25,000మంది ఉంటారు. ఈ చిన్న పట్టణంలో 59 సంఘాలున్నాయి. దానిలోని ప్రజలు అధికశాతం క్రైస్తవులు. కాని 2000 నుండి 2020వరకు అమెరికాలోని మరే పట్టణం/నగరంలో జరగనన్ని అత్యధిక హింసాత్మక నేరాలు, అత్యధిక హత్యలు తూర్పు సెయింట్ లూయాలో జరిగాయి.

### కథ 3: నదీ సమాజాలు

అమెజాన్ నదివెంబడి మారుమూల అనేక సమాజాలున్నాయి. వాటిని కేవలం పడవలద్వారానే చేరగలం. అనేక సంవత్సరాలక్రితం ఈ సమాజాలలో క్రైస్తవులు లేరు. అప్పుడు ఈ ప్రాంతాలకు మిషనరీలు వచ్చి, సువార్త ప్రకటించినప్పుడు ప్రజలు రక్షణపొందారు. ఈ మిషనరీలు కొంతకాలం ఉండి ఒక సంఘాన్ని స్థాపించి, నదీతీరంలోని మరొక సమాజం దగ్గరకు వెళ్ళేవారు. ఇప్పుడు అవే మారుమూల సమాజాలలో నదివెంబడి క్రైస్తవులున్నారు. కాని ఆ గ్రామస్తులంతా చాలా పేదవారు. కుటుంబాలలో తినడానికి తగినంత ఆహారం కూడా లేనివాళ్ళు. వాళ్ళకు డబ్బులు వచ్చే విధానాలలో ఒకటి, 12 లేక 13 సంవత్సరాల వయస్సు వచ్చిన వాళ్ళ ఆడపిల్లలను వేశ్యలుగా అద్దెకివ్వడమే. సమాజంలోని ధనవంతులైనవారికి తండ్రులు వారి కుమార్తెలను అందుబాటులో ఉంచేవారు. అలాగే క్రైస్తవులైన తండ్రులు కూడా డబ్బుకోసం తమ కుమార్తెలను అద్దెకు ఇచ్చేవారు.

- చెప్పుకున్న ఈ ప్రతి కథలో ఏమి జరిగింది?
- ఈ కథలు ఆశ్చర్యంగా ఉన్నాయా, లేదా? ఎందుకని ఆశ్చర్యం కలిగిస్తున్నాయి?
- ఈ పరిస్థితులనుగూర్చి దేవుడు ఏమనుకుంటున్నాడని మీకనిపిస్తుంది? ఎందుకు?

### కథ 4: పర్వతంమీద ఉన్న ఒక గ్రామం

పర్వతాలలో ఒక చిన్న గ్రామం ఉండేది. అది దేశంలోని పేదప్రాంతంలో ఉంది. అక్కడి ప్రజలు చాలా సామాన్యంగా జీవించేవారు. వాళ్ళకు అతికష్టంగా తినడానికి తగినంత దొరికేది. ప్రతి సంవత్సరం తగినంత ఉంటుందా లేక వాళ్ళకు కొదువగా ఉంటుందా, ఎలా ఉంటుంది అనేది

వాళ్ళు వాతావరణంమీద ఆధారపడి నిర్ణయించుకునేవాళ్ళు. వాళ్ళకు శౌచాలయాలు (లెట్రిన్) ఉండేవి కావు. చాలా చిన్న ఇళ్ళలో ఉండేవాళ్ళు. వాళ్ళు సంతోషం లేనివాళ్ళుగా ఉండేవాళ్ళు కాదు గాని కష్టపడి పనిచేస్తూ ప్రతి సంవత్సరం ప్రయాసపడుతూ ఉండేవాళ్ళు.
13 సంవత్సరాలక్రితం మొదటిసారి మిషనరీలు ఇక్కడికి వచ్చి వాళ్ళతో క్రీస్తునుగూర్చి చెప్పారు. వాళ్ళు విని అర్థంచేసుకుంటూ విశ్వసించడం ఆరంభించి అనేకులు క్రైస్తవులుగా మారారు. ఆ ప్రాంతంలో సంఘాలు కట్టడానికి మిషనరీలు ప్రజలకు సహాయం చేసారు. ప్రజలు క్రమంగా సంఘానికి హాజరయ్యారు. తాము మరణిస్తే పరలోకానికి వెళ్తామని తెలుసు కాబట్టి, తమ రక్షకుని కలుసుకునే ఆ అద్భుతమైన రోజుకోసం వాళ్ళు ఎదురుచూస్తూ సంతోషంగా ఉండేవాళ్ళు.
మిషనరీలు ఆ ప్రాంతాన్ని విడిచివెళ్ళారు కాని స్థానిక నాయకులద్వారా సంఘం కొనసాగింది. 30 సంవత్సరాల తర్వాత సంఘం అభివృద్ధి చెందింది. ప్రజలు కూడుకోవడానికి కృతనిశ్చయులుగా ఉన్నారు. వాళ్ళు ఇంకా చాలా పేదవాళ్ళే. ఆ సంవత్సరం తినడానికి తగినంత వస్తుందో లేక ఆకలితో ఉంటారో అనేది ఇంకా వాతావరణం మీదే ఆధారపడివుంది. చాలా తక్కువ మార్పు వచ్చింది.

- ఈ కథలో ఏమి జరిగింది?
- ఈ కథ ఆశ్చర్యం కలిగిస్తుందా? కలిగిస్తే ఎందుకు? కలిగించకపోతే ఎందుకు?
- ఈ కథ, మిగిలిన కథలలో మారనిది ఏమిటి?

కొన్నివిధాలుగా చివరి కథ మొదట చెప్పుకున్న 3 కథలకంటే ఆశ్చర్యాన్ని కలిగించదు, ఎందుకంటే అది సామాన్యంగా ఉంది. కాని అది మిగతా కథల్లానే ఉంది: ప్రజలు వారి పాపంనుండి మారుమనస్సు పొంది, యేసును తమ రక్షకునిగా పిలిచారు, వాళ్ళ జీవితం మారలేదు. పరలోకంలోనే కాక భూమిమీద కూడా మన జీవితాలు భిన్నంగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు.

## రక్షణ – అభివృద్ధి

**చిన్నబృందంతో చర్చ**

ఈ వచనాలు చదవండి. మనం రక్షణపొందాలంటే ఏమి చేయాల్సివుందని అవి చెబుతున్నాయి?

- ఎఫెసీ 2:8-9
- గలతీ 2:15-16

మనం యేసులో విశ్వాసముంచి, ఆయనను వెంబడిరచడానికి సమర్పణ చేసుకున్నందున రక్షింపబడ్డాం. మనం మన క్రియలచేత రక్షణ పొందలేదు. మనల్ని రక్షించింది మన విధేయత కాదు. ప్రతీదీ సరిగ్గా ఎవడూ చేయలేడు. మనందరం పాపం చేస్తాం. కాని యేసును మన రక్షకునిగా స్వీకరించడం ద్వారా రక్షింపబడడానికి దేవుడు మనకోసం ఒక మార్గాన్ని సిద్ధంచేసాడు. మన రక్షింపబడే మార్గం సిద్ధం చేయడానికి యేసు మనకోసం మరణించాడు.

కొన్నిసార్లు మనం చేసే క్రియలవల్ల మనం రక్షణపొందాం అని కొందరు తలస్తారు. మనం అన్నీ సరియైన/మంచిపనులు చేస్తే మనం రక్షణ పొందుతాం అనేది వాళ్ళ బావన. కాని రక్షణ దేవుడు ఇచ్చే వరం అని మనం గుర్తుంచుకోవాల్సివుంది. మనం యేసునందు విశ్వాసముంచుటద్వారా దాన్ని పొందుకుంటాం. ఈ ప్రశస్తమైన వరాన్ని పొందిన తర్వాత మనం దేవునికి విధేయత చూపాలని కోరుతూ దానిపట్ల కృతజ్ఞత వ్యక్తంచేయాలనుకుంటాం. మన ప్రేమను దేవునికి చూపడానికి ఇదొక మార్గం. అది రక్షణపొందడానికి మార్గం కాదు.

మీ ప్రాణ స్నేహితుడు మీ దగ్గరకు వచ్చి, 'నీవు నాకు చాలా ప్రత్యేకమైనవాడివి. అందుకే నేను నీకు ఈ చాలా విలువైన బహుమానం తీసుకువచ్చాను. నీవు నాకు చాలా ప్రత్యేకమైన స్నేహితుడవని ఇది చూపుతుంది' అని చెప్పాడనుకుందాం.

- ఆ బహుమానం ఇచ్చిన వ్యక్తినిగూర్చి మీరేమనుకుంటారు? వాళ్ళతో మీరెలా వ్యవహరిస్తారు?

నిజమే, మనం వారికి కృతజ్ఞులుగా ఉంటాం. వాళ్ళను సంతోషపెట్టడానికి మనం అదనంగా ప్రయాసపడి, వారికి సేవచేసే మార్గాలకోసం చూడవచ్చు. ఏ వ్యక్తీ మనకు ఎన్నటికీ ఇవ్వలేనంత చాలా గొప్ప బహుమతిని దేవుడు మనకు ఇచ్చాడు. ఈ విశ్వమంతటికీ దేవుడైన వానితో

అనుబంధం కలిగి, ఆయన వినేటట్లుగా ఆయనతో మాట్లాడడానికి, మన పాపాలు క్షమించబడి నిత్యజీవం పొందేందుకు ఆయన మనకు అవకాశం ఇచ్చాడు.

- ఆయన మనకిచ్చిన ఆ గొప్ప బహుమానం బట్టి మనం దేవునితో ఎలా ప్రవర్తించాలని మీరనుకుంటున్నారు?

రక్షణ అనే అద్భుతమైన బహుమానానికి మన స్పందనగా దేవునికి విధేయులుగా నడుచుకోవాలని మనం కోరుకోవాలి. మన విధేయత ద్వారా మనం రక్షణ పొందము గాని మనం పొందిన రక్షణ మనలను విధేయతకు నడిపించాలి. మనం ఇంతకుముందు చూచినట్లు మనం దేవునికి విధేయులమైతే ఆయన ఆశీర్వాదాలను ఎరుగగలము. ఆయన నియమాలు, నిర్దేశాలు మన అభివృద్ధి కోసమే.

మీరేదైన కొత్త వస్తువు కొన్నపుడు అది ఒక సూచనల పుస్తకంతో వస్తుంది అని మనం గత పాఠంలో నేర్చుకున్నాం. ఆ వస్తువు అత్యుత్తమంగా పనిచేయాలంటే, మీరు ఆ సూచనల పుస్తకాన్ని చదవాలి. ఆ పుస్తకం చదవకుండానే మనం దాన్ని వాడవచ్చునేమో కాని పుస్తకాన్ని చదివేవారు ఆ వస్తువును ఎలా వాడాలో అనే విషయాన్ని ఎరుగుతారు. అప్పుడు ఆ వస్తువుపట్ల ఎలా శ్రద్ధ తీసుకోవాలో తెలుస్తుంది కాబట్టి అది ఎక్కువకాలం మన్నుతుంది.

అలాగే దేవుడు భూమిని సృష్టించాడు. భూమిమీద అత్యుత్తమంగా ఎలా జీవించాలో ఆయనకే తెలుసు. మనకు బాధకలిగించడానికో లేక పరిమితులు విధించడానికో ఆయన ధర్మశాస్త్రాన్ని ఇవ్వలేదు. ఆయన మనలను ప్రేమిస్తున్నాడు. కాని మనం వర్ధిల్లేటట్లుగా ఆయన మనకు ధర్మశాస్త్రాన్ని (నియమాలను) ఇచ్చాడు.

దేవుడు మనకు బైబిల్లో ఇచ్చిన కొన్ని నియమాలను చూద్దాం – ఈ సూచనలను పాటించకపోతే మన జీవితాలు బాగుంటాయని మీరు భావిస్తున్నారా లేక పాడౌతాయని భావిస్తున్నారా?

***నిర్వాహకునికి సూచనలు:*** *మీరు ఈ కింది ఉదాహరణలు చదువుతూ ఉన్నపుడు, విద్యార్థులను వారి అభిప్రాయాలు చెప్పడానికి అనుమతించండి.*

- దురాశపడవద్దు (మనం దురాశపడితే మన జీవితాలు సంతోషంగా ఉండవు. దేవుడు మనకిచ్చిన దాన్నిబట్టి తృప్తిచెందకుండా ఇంకా ఏదో కావాలని ఎల్లప్పుడూ కోరుకుంటూనే ఉంటాం).
- నరహత్య చేయవద్దు (మనం హత్యచేస్తే చాలా గందరగోళం కలిగి ప్రజలమధ్య నమ్మకం కోల్పోతాం. మనం క్షేమంగా ఉండం – తరువాత హత్యకు గురయ్యేది మనమే కావచ్చు!)
- వ్యభిచరించవద్దు (వ్యభిచారం వివాహంలోని నమ్మకాన్ని నాశనం చేస్తుంది.)
- దొంగిలవద్దు (అందరూ ఒకరిది మరొకరు దొంగిలిస్తూ ఉంటే గందరగోళంలో పడిపోతాం.)
- మీ పూర్ణ హృదయంతో, పూర్ణ ఆత్మతో, పూర్ణ బలంతో, పూర్ణ మనస్సుతో దేవుని ప్రేమించండి (ఇది మన జీవితాలను మెరుగుచేస్తుంది. దేవునితో అనుబంధంలో ఉండడానికే మనం రూపించబడ్డాం. కష్టసమయాల్లో మనం ఆయనవైపు చూడవచ్చు, ఆయనిచ్చిన నమ్మదగ్గ వాగ్దానాలున్నాయి. దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు, ఆయన మనతో ఉన్నాడు కాబట్టి ఎన్నికీడులు జరిగినా మనం ఒంటరివారము కాదు అని మనం ఎరుగుదుము.)
- నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించు (అందరూ ఒకరినొకరు ప్రేమించి విధేయులయ్యే ఒక సమాజాన్ని ఊహించండి!)

కాబట్టి యేసులో విశ్వాసంద్వారా కృపచేత మనం రక్షణపొందామని మనం చూస్తున్నాం. విధేయత మనకు రక్షణను సంపాదించదు. కాని మనం రక్షింపబడినందుకు కృతజ్ఞతగా, ప్రేమతో విధేయులమౌతాం. మనం విధేయత చూపుతుండగా వర్ధిల్లుతాం. రక్షించబడి, సరియైన జీవితాన్ని జీవిస్తున్నవారికి జీవితం సులువుగా గడుస్తుందని దేవుడు ఎన్నడూ వాగ్దానం చేయలేదు. కాని కష్టాలను కూడా తన మంచి ఉద్దేశాలకు వాడతానని ఆయన వాగ్దానం చేస్తున్నాడు.

# దేవుని నియమాలు

**పెద్ద /చిన్న బృంద చర్చ వి. స.**

ద్వితీయోపదేశకాండం 30:11-20 చదవండి.

- దేవుడు తన నియమాలను ఎలా వర్ణిస్తున్నాడు? అవి కష్టమైనవా లేక సులువైనవా?
- 15వ వచనంలో మనముందున్న ఎంపికలు ఏమిటి? మీరేది కోరుకుంటారు?
- జీవాన్ని, దీవెనను తెచ్చేది ఏది? (వ.16)
- మరణాన్ని, శాపాలను తెచ్చేది ఏది? (వ.17-18)
- మనం ఏది ఎంచుకోవాలని దేవుడు కోరుతున్నాడు? (వ.19)

ద్వితీయోపదేశకాండం 28:1-14 చదవండి.

- మనం దేవుని ఆజ్ఞలు /నియమాలకు విధేయులమైతే ఏమి జరుగుతుంది?
- ఈ వాగ్దానాలు మనం మరణించిన తర్వాత జీవితానికా లేక భూమిమీద మనం జీవించడానికా?

ద్వితీయోపదేశకాండం 28:15-19 చదవండి.

- మనం దేవుని ఆజ్ఞలు /నియమాలకు విధేయత చూపకపోతే ఏమౌతుంది?

మనం ఎలా జీవించాలో మనకు చెప్పే అనేక ఆజ్ఞలు /నియమాలు దేవుడు సృష్టించాడు. వ్యక్తిగతమైన మంచితనాన్ని పాలించే నైతిక నియమాలున్నాయి. ఒక ఉదాహరణ, 'వ్యభిచరించకూడదు'. కొన్ని మనం చూడగలవాటిని పాలించే ప్రాకృతిక లేక సృష్టికి సంబంధించిన నియమాలు ఉన్నాయి. ఉదాహరణకు, రోజుకు 24 గంటలున్నాయి, మొక్కలు ఎదగాలంటే నీళ్ళు కావాలి అనేటువంటివి. మనం దేవుని ఆజ్ఞలకు విధేయత చూపుతుండగా మన జీవితాలు మెరుగవ్వడం చూస్తాం. ఈ నియమాలను మనం అర్థం చేసుకుని వాటిని మన జీవితానికి అన్వయించుకోవడం ఆరంభించాలి. మనమలా చేస్తుండగా దేవుడు మన జీవితాలను దీవించడం మనం చూస్తాం.

# ఫిజిలో రూపాంతరం

***నిర్వాహకునికి సూచనలు***: *ఫిజిలోని ఈ కింది కథను మీరు చదవవచ్చు లేకపోతే మీకు సమయం, అవకాశాలు ఉంటే ఫిజిలో రూపాంతరం అనే 5 నిమిషాల వీడియోను చూపించవచ్చు.*
*(https://www.sentinelgroup.org/let-the-sea-resound#Doc-Trailer)*

మీరు కథ వింటున్నపుడు, ఈ కింది ప్రశ్నలకు ఎలా జవాబుచెప్పాలో ఆలోచించండి:

1. ప్రజలు దేవునికి విధేయులవ్వడం ఆరంభించిన కొన్ని విధానాలు ఏమిటి?
2. దేవుడు తమను ఆశీర్వదిస్తున్నాడని వాళ్ళు చూచిన కొన్ని విధానాలు ఏమిటి?

## ఫిజి రూపాంతరం కథ

ఫిజి అనేది 322 ద్వీపాలుగల దేశం. అది అనేకమంది ప్రసిద్ధిచెందినవారు సెలవులలో విహారం చేయడానికి వెళ్ళే అందమైన ప్రదేశం. దేశానికి వచ్చే అధిక ఆదాయం పర్యాటకులనుండే వస్తుంది. ఫిజిలో 9 లక్షలమంది ప్రజలు జీవిస్తున్నారు. అందులో సగంమంది స్థానిక ఫిజికి చెందినవారే. సుమారు 40 శాతంమంది బ్రిటిష్ వలసదారులు భారతదేశంనుండి తీసుకువచ్చిన పనివారి సంతానం. ఈ రెండు గుంపుల ప్రజలు ఎప్పుడూ సఖ్యతగా ఉండరు.

మే, 2000లో, ఒక తిరుగుబాటు జరిగింది. ప్రభుత్వాన్ని దించివేసి, ప్రభుత్వ అధికారులను 56 రోజులపాటు తుపాకీలతో బెదిరించారు. వీధుల్లో దోపిడీలు, ప్రజలు ఒకరినొకరు చంపుకోవడం జరిగాయి. సైనికులు ఒకరిపై ఒకరు దాడిచేసుకున్నారు. పర్యాటకులు రావడం మానేసారు. కాబట్టి ప్రజలకు ఆదాయం పోయింది. ప్రభుత్వాధికారులను విడిచిపెట్టిన తర్వాత కూడా ఆ దేశం విపత్తులో కూరుకుపోయింది.

ఈ సమయానికి ముందు, ఫిజిలో ఉన్న సంఘాలు కలిసికట్టుగా ఉండేవి కావు ఒకరికి ఒకరు సహాయం చేసుకునేవి కావు. దానిబదులు వాళ్ళు ఒకరితో ఒకరు పోటీ పడేవారు. కాని తిరుగుబాటు జరిగినప్పుడు, తాము కలసి కూడుకొని తమ దేశంకోసం ప్రార్థించాలి అని సంఘాలు గుర్తించాయి. వారు మొదటి కూటాన్ని నిర్వహించినప్పుడు, ఎవరైనా వస్తారో లేదో తెలియకుండానే ఆరంభించారు. కాని గది అంతా సంఘనాయకులతో నిండిపోయింది. దేవుడు తమ దేశాన్ని ఆశీర్వాదించాలని తాము కోరితే, తామంతా కలసి పనిచేయాలని, ప్రార్థనలో ఐక్యంకావాలని సంఘ కాపరులు గ్రహించారు. ఇది ఒక కొత్త సహకారానికి దారితీసింది: క్రైస్తవ సంఘాల సమాఖ్య (ద అసోసియేషన్ ఆఫ్ క్రిస్టియన్ చర్చెస్).

జూలై, 2001లో దేశంలోని క్రైస్తవులంతా కలసి ప్రార్థించి, బైబిల్ బోధనకోసం కలుసుకున్నారు. ఆ సమయం ముగిసిన తర్వాత ఆపద్ధర్మ ప్రధానమంత్రి ప్రార్థించాడు. తనను క్షమించమని, దేవుని ఘనపరచేటట్లు తనను నడిపించమని అతడు దేవుని అడిగాడు. అది జరిగిన వెంటనే అతడు ఫిజి దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు. తనతోపాటు పనిచేయడానికి దైవికమైన ఇతర నాయకులకోసం అతడు వెదకాడు.

చాలకాలం క్రితం ఫిజి చేతబడులకు, నరమాంసభక్షకులకు ప్రసిద్ధి చెందినది. వాళ్ళు కాల్చుకుతినే వారిని కాల్చడానికి కావలసిన కట్టెలు కూడా వాళ్ళచేతనే కొట్టించేవాల్ళు. దీనితోపాటు జరిగిన చేతబడులు, క్షుద్ర ఆచారాలు గ్రామాలమీద ఒక శాపాన్ని విడిచిపెట్టాయి. అర్థంకాని అనారోగ్యాలు, మరణాలు సంభవిస్తూ ఉండేవి. కొన్ని ప్రాంతాల్లో పంటలు గాని, ఫలాలు గాని వచ్చేవి కావు. మరికొన్నిచోట్ల నీళ్ళలో చేపలు జీవించగలిగేవి కావు.

ఒక గ్రామం మాదకద్రవ్యాలు (డ్రగ్స్) పెంచడంలో ప్రసిద్ధిచెందింది. ఆ ప్రాంతంలో వాటిని సరఫరాచేసే నాయకుని స్నేహితుడొకరు అనారోగ్యం పాలై తాను చచ్చిపోతానేమో అని భయపడ్డాడు. అయితే అతని స్నేహితులు ఒక చర్చికి తీసుకెళ్ళి ప్రార్థన చేయించారు. అతడు స్వస్థతపొంది తన జీవితాన్ని ప్రభువుకు ఇచ్చాడు. జరిగింది విన్న గ్రామ ప్రజలు తాము కూడా యేసును వెంబడిరచాలని కోరుకున్నారు. అపవాది తమకు అబద్ధాలు చెబుతూ వచ్చాడని వారు గ్రహించడం ఆరంభించారు. డ్రగ్స్ సరఫరా చేసే వ్యక్తికూడా క్రైస్తవుడుగా మారి డ్రగ్స్ అమ్మడం మానేశాడు. ప్రతిరోజు ఉదయం 4 గంటలకు గ్రామ నాయకులు కలసి ప్రార్థించడం ఆరంభించారు. వారు క్షమించమని దేవుని అడిగి, తమ సమాజాన్ని ఆయన చేతుల్లోకి తీసుకోమని ప్రార్థించారు. దేవుడు వారి ప్రార్థనలు విన్నాడు! తరచుగా రోగులయ్యేవారు బాగయ్యారు. ఫలించని చెట్లు, ఫలాలు ఇవ్వడం ఆరంభించాయి. గతంలో కొన్ని చేపలు మాత్రమే ఉండే సముద్రంలో ఇప్పుడు సమృద్ధిగా చేపలు ఉంటున్నాయి.

మరొక ప్రాంతంలో నీళ్ళు విషపూరితం కావడంచేత 55 సంవత్సరాలుగా చేపలనేవే లేవు. నదికి అవతల పంటలు పండేవి కావు. గ్రామంలోని ప్రతిఒక్కరూ కలసివచ్చి తమ పితరుల పాపాలను ఒప్పుకుని, చేతబడులనుండి మారుమనస్సు పొందారు. తమను క్షమించమని వారు దేవుని ప్రార్థించారు. తమ చేతబడుల వస్తువులన్నీ తెచ్చి వాటిని నాశనం చేసారు. దానిఫలితంగా దేవుడు వారి నీళ్ళను స్వస్థపరచగా అవి చేపలతో నిండిపోయాయి. నది అవతల ఉన్న భూమికూడా బాగై అనేకమైన పంటలు పండడం ఆరంభమైంది.

పట్టణాల్లో కూడా అనేకమైన మార్పులు జరిగాయి. తమ పట్టణాలకోసం ప్రార్థించడానికి సంఘాలు క్రమంగా కూడుకునేవి. ఇంతకుముందు తాము ఒకరితో ఒకరు ప్రవర్తించిన విధానానికి ఒకరినొకరు క్షమాపణ కోరారు. పట్టణాలు మారడం ఆరంభమైంది. ఇంతకుముందు ప్రజలు నవ్వేవాళ్ళుకాదు కాని ఇప్పుడు నవ్వుతున్నారు. నేరం, పేదరికం, బిక్షకులు, వీధి పిల్లలు తగ్గిపోయారు. పిల్లలు స్కూలుకు వెళ్ళడం మొదలుపెట్టారు. ఆర్థికస్థితి మెరుగుపడిరది, పర్యాటకులు తిరిగి రావడం మొదలైంది.

ఈలోపు, తిరుగుబాటు చేసి ప్రభుత్వాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించినవాళ్ళను చెరసాలలో పడవేసారు. చెరసాలలు నిరీక్షణలేని ప్రదేశాలు. కాని సంఘాలు చెరసాలల్లోకి వెళ్ళడం ఆరంభించాయి. ఆరంభంలో కష్టంగా ఉండేది. ఖైదీలకు చాలా ద్వేషం ఉండేది. అధికారం పొందాలనే తమ ప్రణాళికలు పాడుచేసిన వారిమీద పగతీర్చుకోవాలని వాళ్ళు కోరుకునేవాళ్ళు. వాళ్ళు క్షమించేందుకు సిద్ధంగా లేరు. కాని దేవుడు వారిలో

పనిచేసినందున ఆ ఖైదీలు మారుమనస్సు పొంది క్రైస్తవులుగా మారారు. దేవుడు వాళ్ళను చాలా నిరీక్షణ, సంతోషాలతో నింపేసాడు! ఆ ప్రక్కగా నడిచివెళ్తున్న ప్రజలు చెరసాలనుండి దేవుని స్తుతించి ఆరాధించడం వినగలిగేవాళ్ళు – అది ఒక చర్చిలా అనిపించేది!

2దినవృత్తాంతాలు 7:14 కలిసి చదవండి.

- ఫిజిలో ఉన్న ప్రజలు దేవునివైపుకు తిరిగిన విధానాలేమిటి? అది 2దిన 7:14 వంటిదేనా లేక భిన్నమైనదా?
    - *సంఘాలు కలసి పనిచేసాయి.*
    - *సంఘాలు కలసి ప్రార్థించడం ఆరంభించాయి.*
    - *ప్రజలు గతంలో చేసిన పనులనుబట్టి క్షమాపణ అడిగారు.*
    - *చేతబడి/క్షుద్రపూజలకు సంబంధించిన వస్తువులు పారవేసారు.*

- వారు తనవైపుకు తిరిగినప్పుడు దేవుడు ఏమి చేశాడు? దేవుడు ఫిజిని ఆశీర్వదించిన కొన్ని విధానాలేవి?
    - *ఇంతకుముందు మొక్కలు పెరగనిచోట మొక్కలు మొలిచాయి.*
    - *సముద్రంలో చేపలు వచ్చాయి.*
    - *నేరాలు తగ్గిపోయాయి.*
    - *బిక్షగాళ్ళు, వీధుల్లో అనాధలు తగ్గిపోయారు.*
    - *పిల్లలు స్కూలు వెళ్ళారు.*
    - *ప్రజలు నవ్వారు.*
    - *పర్యాటకులు తిరిగివచ్చారు.*
    - *ఆర్థికస్థితి మెరుగైంది.*

దేవుడు వారి దేశాన్ని ఆశ్చర్యకరమైన విధానాల్లో స్వస్థపరచాడు.

- మీ సమాజానికి దేవుడు ఇలా చేయగలడా?
- 2దిన 7:14 ప్రకారం, ఫిజి కథ ప్రకారం మీ సంఘంలోని వారు ఏమి చేయాలి?

## ముగింపు

యేసు మనకోసం సిలువపై మరణించాడు. దేవునిలో నమ్మికవుంచి, ఆయనను అనుసరించడం ద్వారా మనం క్రైస్తవులమౌతాం. మనం దేవుని వెంబడిస్తూ, ఆయనకు విధేయులవ్వడం కొనసాగిస్తే, మన జీవితాలు మారాలి. మనం పేదరికంలో, దిక్కులేని స్థితిలో ఉండకూడదు. దానిబదులుగా మనం ఆయనకు విధేయులమైనప్పుడే దేవుడు మనలను దీవిస్తానని వాగ్దానం చేసాడు. ఫిజి కథలోవలెనే మనం మారుమనస్సు పొంది, మన పాపంనుండి వెనక్కి తిరిగి, దేవునికి విధేయులవ్వాలని ప్రయాసపడినప్పుడు మనం మార్పు చూస్తాం. అంటే మనం ఎన్నడూ సమస్యలను ఎదుర్కోనవసరం లేదని అర్థం కాదు. మనమింకా పాపంతో నిండి, చితికిపోయిన లోకంలోనే జీవిస్తున్నాం. కాని మన జీవితాలు, సమాజాలు సమగ్రంగా మారుతూ ఉండాలి.

- ప్రజలు క్రీస్తువద్దకు వచ్చినపుడు మీ సమాజంలో ఎలాంటి మార్పులు జరగడం మీరు చూచారు? (ఈ మార్పులనుబట్టి దేవునికి కృతజ్ఞతలు చెప్పడానికి సమయం తీసుకోండి.)

తరువాత వచ్చే కొద్ది పాఠాల్లో మరిన్ని దేవుని ఆజ్ఞలు/నియమాలను చూద్దాం. తరువాత సాతాను మనకు అబద్ధాలు చెప్పి ఎలా మనలను పేదరికంలో ఉంచడానికి ప్రయత్నిస్తాడో, దేవుని సత్యం మనకు ఎలా స్వేచ్ఛనిస్తుందో చూద్దాం.

# పాఠం 2: మనం సృష్టికి గృహనిర్వాహకులముగా ఉండాలి

**ముఖ్యమైన తలంపులు**

1. పరిపాలించి, పనిచేసి, సృష్టిని జాగ్రత్తగా చూచుకొమ్మని దేవుడు ప్రజలకు చెప్పాడు. ఇది సృష్టితో సరియైన సంబంధం కలిగివుండడం.
2. మన సృజనాత్మకతను ఉపయోగించి మన సృష్టిని పరిపాలించాలి కాని దాన్ని పాడుచేయకూడదు లేక దాని పరిపాలనలోకి వెళ్ళిపోకూడదు.

**వస్తువులు జాబితా**

1. దృశ్య పరికరాలు – 2 లేక 3 సెట్లు సృష్టికార్డులు (ఒక్కొక్క సెట్‌లో 18 కార్డులు ఉండాలి. వాటిని ప్రింట్‌చేసి, కత్తిరించి ఉంచుకోవాలి)
2. కొన్ని ఖాళీ కార్డులు
3. నీళ్ళ సంచి
4. నీళ్ళను తుడవడానికి గుడ్డ

## పరిచయం

***నిర్వాహకునికి సూచనలు**: ఒక సంచిలో నీళ్ళుపోసి, ఆ నీళ్ళు ప్రవహించినప్పుడు దేనినీ పాడుచేయని స్థలంలో, విద్యార్థులందరూ దాన్ని గమనించే చోట గదిలో ఉంచాలి. మీరు పాఠం ఆరంభిస్తుండగా ఆ సంచికి ఒక చిన్న రంధ్రం చేసి నీళ్ళను కారిపోనివ్వండి. ఎంత రంధ్రం చేయాలంటే ఆ నీళ్ళు ప్రవహించే వేగం విద్యార్థుల దృష్టిని ఆకర్షించాలి. ఎవరైనా ఆ నీళ్ళను చూసినప్పుడు ఈ పాఠం ఆరంభించి ఉదాహరణ ముగించండి.*

*ఆ సంచిలోనుండి నీళ్ళు కారిపోతున్నాయి అని ఎవరైన చెప్పినప్పుడు, నేనేం చేయలేనని చెప్పండి. ఏమి చేయవచ్చో విద్యార్థులు సలహాలు ఇవ్వడానికి అనుమతించండి. వెంటనే ఎవరూ సలహా చెప్పకపోతే, 'మీరేమైనా చేయగలరా?' అని విద్యార్థులను అడగండి.*

**పెద్ద బృందం చర్చ**

- ఇప్పుడు ఏమి జరిగింది?
- నీళ్ళు కారిపోకుండా 'నేను ఏమీ చేయలేను' అని నేను అన్నపుడు మీకేమనిపించింది?
- ఆ నీళ్ళు కారిపోకుండా ఆపకపోతే ఏ ప్రతికూలమైన విషయాలు జరిగివుండేవి?

బైబిల్లోని మొట్టమొదటి అధ్యాయంలోనే సృష్టిని పరిపాలించమని లేక సృష్టిపై అధికారిగా ఉండమని దేవుడు మనకు చెప్పాడు. ఈ పాఠంలో ఆ వ్యాఖ్యను మరింత పరిశీలనగా మనం చూడబోతున్నాం.

# కథ

***నిర్వాహకునికి సూచనలు**: ఈ కింది కథను క్లాసులో చదవండి.*

గాటెమాలలోని అత్యంత నిరుపేద ప్రజలలో నిరుపేదలైన పోకోంచి ఇండియన్స్ ఉన్నారు. చాలా సంవత్సరాలక్రితం, మిషనరీలు వచ్చి సంఘాలు స్థాపించారు. చాలామంది పోకోంచి ప్రజలు క్రీస్తును అంగీకరించారు. కాని వారి సమాజాలు మాత్రం తీవ్రమైన పేదలుగానే మిగిలిపోయారు. క్రైస్తవ్యంలోకి కొత్తగా వచ్చి యువ క్రైస్తవులు భవిష్యత్తునుగూర్చి నిరీక్షణ సంపాదించారు కాని ఈరోజుకు నిరీక్షణ లేదు. నిజానికి భూమిమీద తమ భయంకరమైన పరిస్థితిని వదిలించుకొని పరలోకంలో యేసుతో ఉండడంకోసం అచ్చంగా మరణించడానికి ఎదురుచూస్తూ ఉన్నారు.

అయితే ఆర్టురో అనే ఒక యువ పాస్టర్ పోకోంచి ప్రజలమధ్య పనిచేయడానికి వచ్చినపుడు మార్పు ఆరంభమైంది. అతడు విద్యలేని పోకోంచి పాస్టర్లకు జాగ్రత్తగా బైబిల్ నేర్పించాడు. వాళ్ళు అధ్యయనం చేస్తుండగా, బైబిల్లోని నియమాలను, సూత్రాలను మన అనుదిన జీవితాలకు ఎలా అన్వయించుకోవాలని దేవుడు కోరుతున్నాడో అతడు వివరించాడు.

పోకోంచి ప్రజలకున్న సామాన్యమైన సమస్య పంటలు కోసిన తర్వాత నిల్వచేయడానికి సరియైన వసతులు లేకపోవడం. తరచుగా కౌలు రైతులు మంచి పంటను కోసి తమ పిల్లలకు పెట్టేలోపు దాన్ని ఎలుకలు తినేసేటట్లుగా పరిస్థితి ఉంది. ఆ రైతులను ఆర్టురో అడిగాడు, 'ఎవరు తెలివైనవారు, మీరా లేక ఎలుకలా?' అని. రైతులు నవ్వి, 'ఎలుకలే' అన్నారు. 'మీరు ఎలుకలను పాలిస్తారా లేక ఎలుకలు మీ జీవితాలను పాలిస్తున్నాయా?' అని ఆర్టురో అడిగాడు. తమను తమ కుటుంబాలను ఎలుకలే పరిపాలిస్తున్నాయని రైతులు ఒప్పుకున్నారు. అవి ఆహారాన్ని తీసుకెళ్తుంటే ఎవరూ వాటిని ఆపలేరు. ఎలుకలు ఏమి తినాలో మనుషులు కాదు ఎలుకలే నిర్ణయిస్తున్నాయి.

అప్పుడు స్త్రీ, పురుషులే సృష్టిని పరిపాలిస్తున్నారని బైబిల్ చెబుతున్న విషయాన్ని ఆర్టురో వారికి చూపించాడు. వారు దేవుని పోలికలో చేయబడ్డారు కాబట్టి వారికి సృజనాత్మకతను ఇచ్చి దేవుడు దీవించాడని అతడు వారికి జ్ఞాపకం చేసాడు. సృష్టి తమపై పరిపాలన చేయనీయకుండా, సృష్టిని పాలించే సూత్రాన్ని వారు పాటించడానికి దేవుడు వారికిచ్చిన సృజనాత్మకతను వారు ఉపయోగించాల్సివుంది.

తాము బైబిల్ ప్రకారం ప్రవర్తించి ఎలుకలపై పరిపాలన చేయాల్సివుందని పోకోంచి ప్రజలు నిర్ణయించుకున్నారు. వారి ఆహారనిల్వలు ఎలుకలు తినకుండా నిల్వవుంచే సదుపాయాలను నిర్మించుకున్నారు. ఆహారాన్ని ఎలుకలు తినకుండా ఎప్పుడైతే కాపాడుకున్నారో, వారి కుటుంబాలకు తగినంత ఆహారం ఉండడం మొదలైంది.

**పెద్ద బృందంతో చర్చ**

- ఈ కథలో ఏమి జరిగింది?
- ఈ కథనుండి మనం ఏమి నేర్చుకోగలం? మన ప్రాంతానికి ఇది ఎలా వర్తిస్తుంది?

# బైబిల్ అధ్యయనం

**పెద్ద బృందంతో చర్చ**

కీర్తన 24:1 చదవండి.

- ఈ భూమి ఎవరిది?

ఆది 1:26–28; 1:15 చదవండి.

- తన సృష్టితో ఏమి చేయాలని దేవుడు ప్రజలకు చెప్పాడు?
  - *పరిపాలించమని*
  - *పనిచేయమని*

    - *కాపాడమని*

- కాపాడమని చెప్పడంలోని అర్థం ఏమిటి? మనం దేనినైనా కాపాడినప్పుడు ఏమి చేస్తాం? దేవుని సృష్టిని మనం ఎలా కాపాడుతాం?
    - *మనం దేనినైనా కాపాడినప్పుడు మనం దాన్ని సంరక్షించి, అది విరిగిపోకుండా, పాడవ్వకుండా చూస్తాం. ఉదాహరణకు, పర్యావరణాన్ని నాశనం చేయబకుండా, చెత్తను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండా చూస్తే మనం ఇలా చేయవచ్చు. ఎక్కువ చెట్లు కొట్టివేయడంద్వారా భూమి కృంగిపోకుండా చేయడం వంటివాటి విషయంలో జాగ్రత్త వహించడం ద్వారా మనం ఇది చేయవచ్చు.*
- పనిచేయడం అంటే అర్థం ఏమిటి? మనం అది ఎలా చేయగలం?
    - *మనం భూమిపై పనిచేయడం అంటే అది ఏదైనా ఫలించేటట్లు చేయడం. మనకు ఆహారం ఇచ్చేలా, అందంగా కనిపించేలా, ఇతర అవసరాలు తీర్చేలా సృష్టి మనకు ఉపయోగపడాలి. ఉదాహరణకు, ఇళ్ళు కట్టుకోవడానికి కావల్సిన వస్తువులు. మనం సేద్యం చేస్తున్నపుడు, దేవుడు మనలను చేయమన్న పని చేస్తున్నాం. మనం సేద్యం చేస్తున్నపుడు ఆయన ఆజ్ఞను పాటిస్తున్నాం కాబట్టి మనం సంతోషంగా భావించాలి.*
- సృష్టిని పరిపాలించడం అంటే అర్థం ఏమిటి? (పోకోంచి కథనుగూర్చి ఆలోచించండి)
    - *పరిపాలించడం అంటే ఒకదానిపై నియంత్రణ కలిగివుండడం. ఉదాహరణకు ఒక నీళ్ళున్న సంచిలోనుండి నీటి ప్రవాహాన్ని మనం నియంత్రించగలగడం. అది మనలను నియత్రించదు, మనమే ఆ నీటిప్రవాహాన్ని నియంత్రిస్తాం. సృష్టిని పరిపాలించడానికి మనం మన సృజనతాత్మకతను వాడాల్సివుంది. ఉదాహరణకు ఒక వంతెన సృష్టిని పాలిస్తుంది. వంతెన లేకుంటే మనం ఎక్కడికి వెళ్ళగలమో నిర్ణయించేది నదీ ప్రవాహం. ఒక వంతెన లేక పడవతో మనం ఎక్కడికి వెళ్ళాలనుకుంటున్నామో నిర్ణయించుకోవచ్చు. మనం సృష్టి నియంత్రణలో ఉన్నవారుగా భావించాలని దేవుడు కోరుకోవడం లేదు. సృష్టిని పాలించడం కొనసాగించడానికి మనకు సృజనాత్మక విధానాలను ఇవ్వమని మనం దేవుని అడగాల్సివుంది.*

మనం సృష్టిని పాలించి, పనిచేసి, కాపాడినప్పుడు మనం దేవుడు మనకిచ్చిన ఆజ్ఞలను పాటిస్తున్నట్లు. దీన్నే సృష్టితో సరియైన సంబంధం కలిగివుండడం అని మనం పిలుస్తాం.

## సృష్టితో సరియైన సంబంధం

**చిన్నబృందంతో చర్చ (2-3 బృందాలు)**

***నిర్వాహకునికి సూచనలు***: *సృష్టి కార్డులు, కొన్ని ఖాళీ కార్డులు ఉన్న* ***దృశ్య పరికరాలు*** *ఒక సెట్ ఒక్కొక్క బృందానికి ఇవ్వండి.*

ఒక్కొక్క చిత్రం ఉన్న కార్డును చూడండి. సృష్టితో సరియైన సంబంధం ఉన్నవి, సరియైన సంబంధం లేనివి వేరువేరుగా పెట్టండి. తరువాత ఖాళీ కార్డులు ఉపయోగించి మీ సమాజంలో (సరియైన సంబంధం/తెగిపోయిన సంబంధం)గా మరిన్ని ఉదాహరణలు గీయండి.

### సృష్టి కార్డులు

| జంతువులపట్ల శ్రద్ధ | పరిశుభ్రమైన నీళ్ళు | ఆహారం పండిరచడం |
|---|---|---|
|  |  |  |

| | | |
|---|---|---|
| ☺ జంతువులను చూచుకోమని మనం ఆజ్ఞ పొందాం. వాటివల్ల మన ఇళ్ళలోకి వ్యాధులు రాకుండా మనం వాటికి సరియైన నివాసాలు ఏర్పాటు చేయాలి. ఇది సృష్టిని పాలించడంలో ఒక భాగం. | ☺ బావులు తవ్వడం, ఫిల్టర్లు లేక నీళ్లను మరిగించడం వంటి విధానాలద్వారా నీళ్ళు మనకు అనారోగ్యం తీసుకురాకుండా, అవి మన శరీరాలకు తగినట్లుగా మార్చేటట్లు సహాయం చేస్తాయి. | ☺ మన అవసరాలకు తగినట్లు మనం ఆహారం పండిరచాలి. ఇది పనిచేయడంలోని ఒక బృ ాగం. పెరటిలో చిన్న తోట అనేది కుటుంబానికి తగిన పోషకాహారం సిద్ధం చేయడానికి ఒక మంచి మార్గం. |
| **సేద్యం**  | **ఇల్లు కట్టడం**  | **శౌచాలయం / లెట్రిన్**  |
| ☺ దేవుడు మనకిచ్చిన భూమిని మనం సేద్యం చేయాలి. అది మనలను నియంత్రించకుండా మన కుటుంబాలను పోషించేదిగా ఉండాలి. మనం ఆ నేలను మరింత ఫలవంతంచేసేదిగా నీటిపారుదల విధానాన్ని ఏర్పాటు చేయాలి. | ☺ ఎండ వానలనుండి మనకు నీడ కావాలి. సృష్టిని పాలించడంలోని ఒక భాగం మనకు ఒక సురక్షితమైన ఇల్లు నిర్మించుకోవడం. ఇకపైమనం ఎండ, వానలచేత నియంత్రించబడకూడదు. | ☺ లెట్రిన్ కట్టుకోవడం అనారోగ్యాలను తగ్గించి మన వాతావరణాన్ని ఆరోగ్యకరంగా మారుస్తుంది. మనం మన పరిసరాలపట్ల శ్రద్ధ చూపించి అది మన అనారోగ్యాలకు కారణం కాకుండా చూచుకోవాలి. |
| **చేపలు పట్టడం**  | **చెట్లు నరకివేయడం**  | **ఎలుకల బోనులు**  |
| ☺ చేపలు పట్టడం అనేది మన కుటుంబాలకు ఆహారం అందించడానికి మరొక విధానం. | ☹ చెట్లు నరికినపుడు మనం జాగ్రత్త తీసికొని కొత్త చెట్లను నాటాలి. చెట్లు దేవుడిచ్చిన వరం. అవి కొండచరియలు విరిగిపడకుండా, భూమి కోతకు గురికాకుండా కాపాడుతాయి. అలాగే అవి నేలసారాన్ని తిరిగి పొందుకోవడానికి సహాయం చేస్తాయి. మనం చెట్లను నరికివేసి ఆ భూమిని వాడకుండా ఉంటే అది నిష్ఫలమైనదిగా మారిపోతుంది. | ☺ ఎలుకల బోనులు మన ఆహారాన్ని తినేసే ఎలుకలను తగ్గించడానికి సహాయపడగలవు. ఎలుకల బోనులు మరీ క్లిష్టంగా చేయనక్కరలేదు. పైన చూపించిన వెదురుబొంగులతో చేసనవిగా కూడా ఉండవచ్చు. మన సృష్టిని పాలించాలి కాని ఎలుకలు మనలను అనారోగ్యంపాలు చేసేందుకు అనుమతించకూడదు. |
| **కీటకాలను పట్టుకునేవి**  | **ఈగలు వాలకుండా ఆహారాన్ని కప్పివుంచడం**  | **దోమలతెరలో నిద్రపోవడం**  |

| | | |
|---|---|---|
| ☺ కీటకాలను పట్టుకునే వలలు అనారోగ్యాన్ని తెచ్చే కీటకాలను తగ్గిస్తాయి. కీటకాలను తగ్గించడం మనం సృష్టిని పాలించే విధానాలో ఒకటి. . | ☺ అనారోగ్యాన్ని తెచ్చే ఈగలు /ఎగిరే పురుగులునుండి మన కుటుంబాలను సంరక్షించడానికి మన ఆహారాలపై ఎల్లప్పుడూ మూతలు ఉంచాలి. | ☺ దోమలతెరలో నిద్రపోవడం మనకు మలేరియా లేక దోమలద్వారా వచ్చే ఇతర అనారోగ్యాలనుండి కాపాడుతుంది. |
|  **చెత్త** | **ఎండిన /వ్యర్థమైన భూమి**  | **ఒక బావిని తవ్వడం**  |
| ☹ మన పర్యావరణాన్ని కాపాడమని దేవుడు మనకు చెప్పాడు. అది దేవుని ఘనపరచేటట్లు దాన్ని మనం సుందరంగా ఉంచాలి. మనం చెత్తను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండా చెత్తకోసం ఏర్పాటు చేసిన డబ్బాల్లోనే వెయ్యాలి. | ☹ నీటిపారుదల వ్యవస్థ లేక ప్రాకృతిక ఎరువులతో నిష్ఫలమైన భూమిని మరలా ఫలవంతమైనదానిగా మార్చడానికి తగిన విధానాలను మనం కనుక్కోవాలి. | ☺ భూమిక్రింద దేవుడు ఏర్పాటు చేసిన నీళ్ళను తీసుకోగలగడానికి ఒక విధానం బావులు. బావినీళ్ళు మనం శుభ్రంగా ఆరోగ్యంగా ఉండడానికి సహాయం చేస్తాయి. |
| **కూరగాయలు పెంచడం**  | **పెంపుడు జంతువులు**  | **ఎలుకలు ఆహారాన్ని తినడం**  |
| ☺ కూరగాయలు పెంచడం అనేది మన కుటుంబాల పోషణకు మరొక విధానం. | ☹ మనం తినే ఆహారం దగ్గరకు జంతువులు ఎన్నడూ రాకూడదు. అవి వ్యాధులను తెస్తాయి. మన జంతువులకు శాలలు ఏర్పాటు చేసి వాటిని నియంత్రణలో ఉంచాలి. | ☹ ఎలుకలు వ్యాధులను విస్తరించేటట్లు చేసి మనకు కావాల్సిన ఆహారాన్ని తినేస్తాయి. మన ప్రాంతంలో ఉన్న ఎలుకల సంఖ్యను తగ్గించడానికి బోనులు ఏర్పాటు చేసి మన ఆహారాన్ని ఎలుకల బారినపడకుండా కాపాడుకోవాలి. |

**నివేదించే సమయం**

**పెద్ద బృందంతో చర్చ**

***నిర్వాహకునికి సూచనలు***: *బృందాలలో చర్చించిన తర్వాత, ఒక్కొక్క కార్డును తీసుకొని ఈ ప్రశ్నలు అడగండి.*

- ఇది మన సమాజంలో చేస్తామా?
- మంచి కార్డుల విషయంలో, ఇది మన సమాజంలో ఇంకా ఎక్కువగా ఎలా చేయాలి?
- చెడ్డ కార్డులు విషయంలో, ఇది చేయడం ఆపేయడం ఎలా?

## ప్రేమగల కార్యాలనుగూర్చిన తలంపులు

2–3 ఆలోచనలు ఎంచుకుని, వాటిని ప్రేమగల కార్యాలుగా ఎలా చేయాలో ఆలోచించండి. ఒకటి చేయడానికి నిర్ణయించుకునే సమయం తీసుకొని ఆ ప్రేమగల కార్యం చేయడానికి ప్రణాళిక చేయండి.

# పాఠం 3: భవిష్యత్తును మనం మార్చగలం

**ముఖ్యమైన తలంపులు**

1. మనం మారాలనేది దేవుని ఉద్దేశం. మన జీవితాలకోసం ఆయన ఒక ఉద్దేశం కలిగివున్నాడు. మనం వర్ధిల్లాలని, మన జీవితాలు మెరుగవ్వాలని ఆయన కోరుతున్నాడు.
2. (యేసు, మామా నికోల్ వలె) ఇతరులకోసం మార్పు తెచ్చేవారంగా మనం ఉండగలం. నమ్మకంగా దేవుని అనుసరించే ఒక్క వ్యక్తి కూడా ఒక పట్టణాన్ని నాశనం కాకుండా రక్షించగలడు.

**వస్తువులు**

1. దృశ్య పరికరాలు: వేదనతో ఉన్న కుటుంబం చిత్రం
2. దృశ్య పరికరాలు: యేసు, సమాధి కోసం 8 చిత్రాల కార్డులు
3. విద్యార్థి సహకారి వి. స. (అవసరమైతే ఇవ్వండి): మార్పు తెచ్చే వ్యక్తిగా ఉండడం

## పరిచయం

**పెద్ద బృందంతో చర్చ**

***నిర్వాహకునికి సూచనలు**: వేదనతో ఉన్న కుటుంబ చిత్రం ఉన్న **దృశ్య పరికరాన్ని** చూపించి ఈ ప్రశ్నలు అడగండి:*



- ఈ కుటుంబం గత 6 నెలల్లో మారిందని మీరనుకుంటున్నారా?
- ఈ కుటుంబం వచ్చేనెలలో మారుతుందని మీరనుకుంటున్నారా?
- వచ్చే 6 నెలల్లో ఈ కుటుంబం మారుతుందని మీరనుకుంటున్నారా?
- వచ్చే సంవత్సరం ఈ కుటుంబం మారుతుందని మీరనుకుంటున్నారా?

*అన్ని ప్రశ్నలకూ 'లేదు' అని వాళ్ళు జవాబు చెబితే, 'ఎందుకు?' అని ప్రశ్నించండి. వాళ్ళు 'అవును' అని జవాబు చెబితే, 'ఆ మార్పు ఎలా జరుగుతుంది?' అని అడగండి?*

పాఠం 1లోని ద్వితీ 28:1–14 వాక్యభాగాన్ని మరలా చదవండి.

- ఏయే విధానాలలో దేవుడు మనలను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాడు?
- ఈ వచనాలు ఈ చిత్రంలోని కుటుంబానికి అన్వయిస్తాయా?

యిర్మియా 29:11 చదవండి.

- మన జీవితాలకోసం దేవునికి ఉన్న ఉద్దేశాలు ఎలాంటివి?
- ఈ వచనాలు చిత్రంలో ఉన్న కుటుంబానికి అన్వయిస్తాయా? అవును అంటే ఎలా లేక కాదు అంటే ఎలా?

**చిన్నబృందంతో చర్చ**

ఈ కుటుంబం ఎలా ఉండాలని దేవుడు ఉద్దేశిస్తున్నాడో చూపించేలా మరొక చిత్రాన్ని గీయండి.

# మార్పు తీసుకురావడం

**పెద్దబృందంతో చర్చ**
***నిర్వాహకునికి సూచనలు***: *కింది సామెతలు సామాన్యమైన సామెతలు – మీ నేపధ్యానికి తగిన సామెతలు ఎంచుకోవాలనుకుంటే అలా చేయండి.*

'రాజు కొడుకు రాజవుతాడు, సన్యాసి కొడుకు సన్యాసి అవుతాడు.'

- ఈ సామెతకు అర్థం ఏమిటి?
- ఇదే అర్థమిచ్చే వేరే సామెతలు మీకేమైనా తెలుసా?

యిర్మియా 5:1 చదవండి

- దేవుడు ఎంతమంది మనుషులకోసం చూస్తున్నాడు? (*ఒక్కడు*)
- అలాంటి వ్యక్తి ఆయనకు దొరికితే ఏమి జరుగుతుంది? (*దేవుడు ఆ పట్టణాన్ని క్షమిస్తాడు.*)

యెహెజ్కేలు 22:30–31 చదవండి

- దేవుడు ఎంతమంది మనుషులకోసం చూస్తున్నాడు? (*ఒక్కడు*)
- అలాంటి వ్యక్తి ఆయనకు దొరికితే ఏమి జరుగుతుంది? (*దేవుడు ఆ దేశాన్ని నాశనం చేయడు.*)
- అలాంటి వ్యక్తి దేవునికి దొరకకపోతే ఏమి జరుగుతుంది? (*దేవుడు తన ఉగ్రతను కుమ్మరిస్తాడు.*)

బైబిల్ ప్రకారం, నమ్మకంగా దేవుని అనుసరించే ఒక్క వ్యక్తికూడా పట్టణం నాశనం కాకుండా కాపాడగలదు.

# మార్పుతెచ్చే వ్యక్తిగా ఉండడం

**పెద్దబృందంతో చర్చ**
లూకా 7:11–17 చదవండి.
యేసు, ఆయన శిష్యులు ఒక విధవరాలిని ఆమె కుమారుని సమాధి కార్యక్రమం దగ్గర కలుసుకునే సంఘటన ఇది.
అప్పుడే ఒక అద్భుతకార్యాన్ని చూచిన యేసు శిష్యులు చాలా ఉద్వేగంతో ఉన్నారు. విధవరాలు, ఆమెతో సమాధి కార్యక్రమానికి వచ్చినవారు ఏడుస్తున్నారు.

- ఈ కథలో ఏమి జరిగింది?

***నిర్వాహకునికి సూచనలు***: *మార్పుతెచ్చే వ్యక్తిగా ఉండడం గూర్చి మనం నేర్చుకునే ముఖ్యమైన తలంపులను సమీక్షించే 'యేసు,సమాధి కార్యక్రమాని'కి సంబంధించిన* ***దృశ్య పరికరాలను*** *వాడండి.*

మార్పుతెచ్చే వ్యక్తిగా ఉండేలా 7 విషయాలు యేసు చేసాడు. వి. స. అవి ఏమిటో చూద్దాం:

1. **యేసు విధవరాలిని గమనించడం**. ఆ గుంపులో అనేకమంది ఉన్నారు. తాము అప్పుడే చూచిన అద్భుతాన్నిబట్టి యేసు శిష్యులు చాలా ఉద్వేగంతో ఉన్నారు. అయినా యేసు ఆమెను ఆ సమూహం మధ్యలో గమనించాడు. మనం మార్పు తెచ్చేవారిగా ఉండాలంటే మనం ఇతరులను గమనించేవారిగా ఉండాలి. ఒక గుంపును కాక వ్యక్తులను గమనించేవారిగా ఉండాల్సిన అవసరం ఉంది.
2. **ఆయన హృదయం ఆమెపట్ల జాలిగొన్నది**. మనం మార్పు తీసుకురావాలని కోరితే కనికరపడేవారుగా ఉండాలి. ఇతరుల అవసరతలను చూచినప్పుడు మన హృదయం బద్దలైనట్లుగా ఉండాల్సి ఉంటుంది. చాలా తరచుగా మనం చూడడం, శ్రద్ధవహించడం మానివేస్తాం. మన సమాజంలో అవసరతగల వ్యక్తిని చూచినప్పుడు మనం ఏమి చేస్తాం? భర్త విడిచిపెట్టి వెళ్ళిన కుటుంబాన్ని, అతని భార్యను లేక ఒక తాత/మామ్మ తన చిన్నబిడ్డలను విడిచిపెట్టి వెళ్ళిపోయిన కుటుంబాన్ని చూచినప్పుడు మనం ఏమి చేస్తాం? మనకు కనికరం

కలుగుతుందా? మీ సమాజంపట్ల మరింత ప్రేమను మీకిమ్మని దేవుని ప్రార్థించండి. ఆయన చూచినట్లుగా మీ సమాజంలోని ప్రజలను చూడగలిగేటట్లు అనుగ్రహించమని ఆయనను అడగండి.

3. **ఆయన ప్రోత్సాహకరమైన మాటలు చెప్పాడు**. ప్రజలకు తరచుగా ఆదరించే మాటలు, ప్రోత్సహించే మాటలు అవసరం. నిజానికి మనం ఇతరులకు సహాయం చేయాలంటే వనరులు కావాలి అని ఆలోచించడం సులువు. కాని తరచుగా సహాయం అవసరమైనవారికి నిజంగా కావలసింది ఏమిటంటే ఎవరొకరు వారి ప్రక్కన నిలబడి ప్రోత్సహించడం.
4. **యేసు ఆ పాడెను ముట్టాడు**. యేసు ఇలా చేసినప్పుడు, తన సంస్కృతిలో చాలా తప్పు చేసాడు. పాడెను అసలు ముట్టకూడదని, ముట్టినవాడు అపవిత్రం అవుతాడని యూదులు నమ్మేవారు. వేరొకరికి సహాయం చేయడానికి యేసు అపవిత్రుడవ్వడానికి ఇష్టపడ్డాడు. ప్రజలకు సహాయం చేయడానికి మనం కొన్నిసార్లు రిస్కు తీసుకోవాలి, మన చేతులకు బురద అంటుకోనివ్వాలి. ప్రజలు మనగురించి మాట్లాడుకోవచ్చు లేదా నిరాకరించవచ్చు, కాని మనం ఏమి చేయాలని దేవుడు పిలిచాడో అది మనం చేయాలి.
5. **ఆయన ప్రార్థన చేసాడు**. దేవుని వాక్యంలో, ప్రార్థనలో శక్తివుంది. యేసు ప్రార్థించినప్పుడు మరణించిన ఆ వ్యక్తి సజీవుడయ్యాడు. మీరు ఎదుర్కొనే పరిస్థితులలో ప్రార్థించడం మర్చిపోకండి. ప్రజలకోసం ప్రార్థించడానికి సమయం తీసుకోండి. దేవుడు నిజంగా పరిస్థితిని మార్చగలడని, అన్ని అవసరాలను తీర్చగలడని నమ్మి ప్రార్థించండి. దేవుని శక్తిని వాళ్ళు కూడా తెలుసుకునేటట్లు ప్రజలకు ప్రార్థించడం నేర్పండి.
6. **ఒక ఫలితం కలిగింది**. ఆ యువకుడు మృతులలోనుండి సజీవుడయ్యాడు. మన పనికి ఫలితం ఉండాలి. మీరు సహాయం చేయాలని కోరితో, సులువుగా చేయగలిగే చిన్న సహాయాలతో ఆరంభించండి. మీరు విజయవంతంగా వాటిని చేసినప్పుడు ప్రజలు ఉద్వేగభరితులౌతారు, ఇంకా అనేకులు ఆ పనిలో పాల్గొనడానికి ఇష్టపడతారు. తరువాతకాలంలో మీరు మరింత కష్టమైన పనులు చేయగలుగుతారు.
7. **దేవునికి మహిమ కలిగింది**. చివరికి మహిమ దేవునికే చెందాలి. అన్ని పనులూ పూర్తయ్యాక దేవుడు మాత్రమే స్తుతిపొందేటట్లు నిశ్చయం చేసుకోండి.

## మామా నికోల్ కథ

***నిర్వాహకునికి సూచనలు**: చర్చించడానికి చిన్న బృందాలుగా విడిపోకముందు ఈ కథను చెప్పండి.*

కాంగో అనే ప్రజాస్వామ్య గణతంత్ర దేశంలో మామా నికోల్ నివసించేవాడు. టిసిటి తర్ఫీదులో పాలుపొందిన తర్వాత, తన ప్రాంతంలో ఉన్న వితంతువులు, వారి పిల్లలు ఎలా జీవిస్తున్నారో అర్థం చేసుకోవడానికి పరిశోధన చేయాలని మామా నికోల్‌కు అనిపించింది. ఈ సమాజంలో వితంతువులకు సామాజిక స్థలంగాని ఆదాయానికి మార్గాలు గాని లేవు. వారిపక్షంగా మాట్లాడే మగాడు లేనందున, ఇతరులు వారిని దోచుకునేవారు. అనేకులు ఆత్మహత్యలు చేసుకునేవారు. కొందరు కేవలం తిండికోసం వ్యభిచారంలో కూరుకుపోయేవారు. మామా నికోల్ వీళ్ళను దర్శించినప్పుడు, పిల్లల్లో అనేకులు స్కూలు ఫీజు కట్టలేక స్కూలుకు వెళ్ళడంలేదని గ్రహించింది. చాలా దీనస్థితిలో ఉన్న 10మంది వితంతువులను ఆమె గుర్తించింది. వారికి 40మంది పిల్లలు ఉన్నారు.

ఈ వితంతువుల బృందానికి మామా నికోల్ సబ్బులు తయారు చేయడం నేర్పింది. సబ్బులు తయారుచేసే పదార్థాలకోసం వారికి అప్పు ఇవ్వడానికి ఆమె వెళ్ళే సంఘంవారు ఒక కానుక పట్టారు. ఇలా సబ్బులు చేసి అమ్మడం వితంతువులందరికీ కనీసం తినేందుకు తగినంత సంపాదన ఇచ్చింది. కాని మామా నికోల్‌కు అది సంతృప్తినివ్వలేదు. వారి పిల్లలు స్కూలు వెళ్ళడానికి కూడా ఒక మార్గం కనుగొనాలని ఆమె కోరుకుంది. స్కూలు ఫీజు కట్టడానికి తగిన సహాయం చేసేలా ఆమె మొక్కలను పెంచే నర్సరీ ఆరంభించింది. విత్తనాలు నాటి అవి చిన్న మొక్కలయ్యేవరకు ఎదురుచూసి, ఒక్కొక్కటి 1 డాలర్‌కు అమ్మేది. ఆమె ఆ నర్సరీ దగ్గర ఒక చెవిటివాడైన మూగవ్యక్తికి పని ఇచ్చి, అదనపు ఆదాయాన్ని సంపాదించడానికి ఇంకా సంఘంలోనికి కొందరు యువతను పనికి పెట్టింది. ఈ యువతకు అరటిపండ్లు సేద్యం చేయడంతో ఆమె తర్ఫీదు ఇచ్చింది. వాళ్ళ సహాయంతో సంఘానికి సంబంధించిన స్థలంలో 50 అరటి చెట్లు నాటింది. నర్సరీ, అరటిచెట్ల వల్ల వచ్చే ఆదాయం, వితంతువుల పిల్లలందరికీ స్కూలు ఫీజు కట్టేటంత లాభాన్ని ఇచ్చింది.

**చిన్న బృందంతో చర్చ**

- మామా నికోల్ తన సమాజంలో ఎలా మార్పు తెస్తోంది?
- మీ సమాజంలో అలాంటి పనిచేసేవాళ్ళు మీకెవరైనా తెలుసా?
- మీ సంఘం కూడా ఇలా ఏమైనా చేయగలదా? ఎలా?

**నివేదించే సమయం**

***నిర్వాహకునికి సూచనలు:*** *బృందాలవారు కొన్ని జవాబులు చెప్పిన తర్వాత, ఈ కింద ఇచ్చిన అంశాలను పరిశీలించండి.*

**మామా నికోల్‌నుండి మనం నేర్చుకోదగ్గ పాఠాలు:**

- ప్రజలకు సహాయం చేయాలనే హృదయం, దానికోసం సమయాన్ని వెచ్చించే హృదయం మనకుండాలి.
- సహాయం అవసరమైన మన సమాజంలోని ప్రజలతో సంబంధాలను నిర్మించుకోవడానికి మనం సమయం తీసుకోవాల్సివుంటుంది. ప్రజలలో నమ్మకాన్ని నిర్మించడం కోసం ఒక క్రమంలో వారిని దర్శించాల్సివుంటుంది.
- మనం ప్రజల మాటలు వినాలి. కష్టసమయాల్లో ఉన్న అనేకమంది ఇతరులు తమ పట్ల శ్రద్ధవహించాలని, ప్రేమించాలని కోరుకుంటారు. వాళ్ళపట్ల మనం శ్రద్ధ చూపుతున్నామని వాళ్ళు భావిస్తే మనం చెప్పే సలహాలు వినడానికి ఇష్టపడతారు. మనం వాళ్ళను విమర్శించే వైఖరితో కాక వాళ్ళను నిజంగా సహాయం చేయాలనే వైఖరితో ఉండేటట్లు చూచుకోవడం ముఖ్యం. మీరు వాళ్ళను విమర్శించేటట్లు భావిస్తే, వాళ్ళు మీతో ఏమీ పంచుకునే అవకాశం ఉండదు.
- వాళ్ళు కొత్త విధానాల్లో పనులు చేసేటట్లు సహాయం చేసే ఆలోచనలను మనం తీసుకురావాల్సివుంటుంది. తరచుగా తమ జీవితాలను ఎలా మార్చుకోవాలి అనేది ప్రజలకు తెలియదు. పేదవారు తమ పరిస్థితిని మార్చుకోలేమని తరచుగా భావించి, భిన్నమైన జీవితాన్ని జీవించే ప్రయత్నాన్ని సులువుగా విడిచిపెట్టేస్తారు. వారి జీవితాన్ని మార్చుకోవడానికి ఏమిచేయాలో ఆలోచనలు చెప్పి వారి పక్కనే నిలబడి పనిచేసేవాళ్ళను వాళ్ళు ఇష్టపడతారు.
- ఆ ఆలోచనలు జరిగేలా చేయడానికి మనం ఇష్టపడి పనిచేయాల్సివుంటుంది. మామా నికోల్ సంఘాన్ని పాల్గొనేటట్లు చేసి, సబ్బులు తయారు చేయడం నేర్పించి, విత్తనాలు నాటి, యువతకు తర్ఫీదునిచ్చింది. వాళ్ళు ఏమి చేయాలో మాత్రమే వాళ్ళకు చెప్పడం కాకుండా, వాళ్ళు ఆరంభించడానికి ఆమెకూడా చురుకుగా పాల్గొంది.
- చిన్నగా ఆరంభించడానికి సిద్ధంగా ఉండండి. సబ్బులు తయారు చేయడం వితంతువుల ప్రతి అవసరాన్ని తీర్చలేదు, వాళ్ళ సమస్యలన్నీ తీర్చలేదు. కాని గొప్ప మార్పులకు అది ఆరంభమైంది. ప్రజలకు సహాయం చేయడానికి కొన్నిసార్లు మనం ఒక్కొక్క మెట్టు, ఒక్కొక్కరోజుగా పనిచేయాల్సివుంటుంది. ప్రజలు త్వరగా పెద్ద మార్పులు చేసుకోవాలని ఆశించకండి. వాళ్ళు సులువుగా ఆరంభించగలిగే మొదటి మెట్లు వాళ్ళకు ఇవ్వండి. వాళ్ళు వాటిని పూర్తిచేసి విజయం సాధించామని భావిస్తారు. చిన్న విషయంలో ఒకసారి విజయం సాధిస్తే, మరికొంత పెద్దదాన్ని ప్రయత్నించడానికి వాళ్ళు ఇష్టపడతారు.
- మార్పుకు సమయం పడుతుంది. ఈ కథలు జరగడానికి చాలా కాలం పట్టింది.

**ఒక సహాయ బృందం**

ప్రజలకు సహాయం చేయడానికి కొన్నిసార్లు ఆలోచనలు రావడం కష్టంగా ఉంటుంది. మరిన్ని ఆలోచనలు రావడానికి మరొక మార్గం ఒక సహాయ బృందాన్ని ఆరంభించడమే. ప్రజలకు సహాయం చేయాలనే కోరిక కలిగిన కొందరు ఒక బృందంగా ఏర్పడి వారానికి ఒక్కసారి కలుసుకోవడమే ఈ సహాయబృందం. వారు ఒక్కొక్కరు తాము సహాయం చేస్తున్న ప్రజలకోసం ప్రార్థించి, మార్పు తీసుకురావడానికి ఏయే విషయాల్లో తమకు సమాయం కావాలో ఒకరితో ఒకరు పంచుకోవాలి. ఒక్కవ్యక్తికంటే ఎక్కువగా ఒక బృందం ఉంటే ఎక్కువ ఆలోచనలు పంచుకోవచ్చు. మీకు జ్ఞానమివ్వమని దేవుని అడగడం మర్చిపోవద్దు సుమా.

**చిన్నబృందంతో చర్చ**

పాఠం ఆరంభంలోని కుటుంబ చిత్రాన్నిగూర్చి ఆలోచించండి. వాళ్ళున్న ప్రస్తుత పరిస్థితినుండి దేవుడు వారి జీవితాలు ఎలా ఉండాలని ఉద్దేశించాడో అనే పరిస్థితికి మారడానికి సహాయం చేసే కొన్ని మార్గాలనుగూర్చి ఆలోచించండి.

## ముగింపు

**పెద్దబృందంతో చర్చ**

కీర్తన 139:14–17 చదవండి.

మన గతం మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని నమ్మడం కొన్నిసార్లు చాలా సులువుగా ఉంటుంది. మనం పేదవాళ్ళుగా పుడితే ఎల్లప్పుడూ పేదవారుగా ఉంటామని; మనం కుటుంబం రైతులైతే మనం రైతులుగానే ఉంటామని. అయితే నీ జీవితంకోసం దేవునికి ఒక ప్రణాళిక ఉంది. మీరు ప్రత్యేకంగా సృష్టించబడ్డారు. నీకు ఏ తలాంతులు, వ్యక్తిత్వం ఉండాలని ఆయన కోరుతున్నాడో దాన్ని దేవుడు మీకిచ్చాడు. మీరు ఏ కుటుంబంలో పుట్టాలని ఆయన కోరుకున్నాడో ఆ కుటుంబంలోనే పుట్టించాడు. ఆయన మీకు ఇచ్చినదానితో మీరు మార్పు తీసుకురావాలని ఆయన కోరుకుంటున్నాడు. మీలో ఎదుర్కొనే ఏ పరిస్థితినైనా మార్చగలరు. అది నీ కుటుంబంలో, లేక ఇతరులతో లేక నీ సమాజంలోనైనా మార్పు తీసుకురాగలరు. మీ సంఘంలో, మీ ప్రాంతంలో లేక మీ దేశంలో మార్పు తీసుకురావడానికి దేవుడు మిమ్మల్ని పిలవవచ్చు.

## తలపోయడం, అన్వయం

ఈ ప్రశ్నలనుగూర్చి తలపోయండి, ప్రార్థించండి.

- మీరు సహాయం చేయగలవారు ఎవరు? మీరు చేయగలిగేది ఏమిటి?
- ఒక సహాయబృందంలో భాగస్థులుగా ఉండడం మీకిష్టమేనా?

***నిర్వాహకునికి సూచనలు***: *బృందంవారు ప్రార్థించడం పూర్తయ్యాక, వచ్చే ఖాళీ సమయంలో మీతోకలసి సహాయబృందంగా ఉండడానికి ఆసక్తిగలవారు ఉన్నారేమో అడగండి. వాళ్ళు 4–8 మంది చొప్పున బృందాలుగా వేరుచేసి, వాళ్ళు ఎప్పుడు కలుసుకుంటారో ప్రణాళిక చేసుకోమని ప్రోత్సహించండి. వాళ్ళ మొదటి కూడికలో వాళ్ళు ఎవరికి సహాయం చేయాలని కోరుతున్నారో ఎంచుకోమని వాళ్ళకు వివరించండి. వారిని దర్శించడంతో ఆరంభించండి. మీరు దర్శించే ప్రజలకు దేవుడు సహాయం చేయునట్లు ఒకరికోసం ఒకరు ప్రార్థించండి. రెండవసారి కూడుకున్నపుడు, మీరు దర్శించడానికి వెళ్ళిన సమయం ఎలా గడిచింది, మీరు చూచిన అవసరాలు ఏమిటి అని నివేదిక ఇవ్వండి. ఎలా సహాయం చేయాలి అనే ఆలోచనలు పంచుకోండి. సహాయం చేయడానికి ఉన్న అవకాశాలనుగూర్చి దేవుని జ్ఞానంకోసం, మీకు ఆయన ఇచ్చిన సృజనాత్మకతను ఉపయోగించమని బృందంగా కలసి ప్రార్థించండి. ఒక్కసారే అన్నీ చేయడానికి ప్రయత్నించవద్దని గుర్తుంచుకోండి సుమా. సహాయం చేయడం ఆరంభించడానికి ఒక చిన్న అవసరాన్ని ఎంచుకోండి.*

# పాఠం 4: దేవుడు మనకు ఎంతో ఇచ్చాడు

**ముఖ్యమైన తలంపు**

దేవుడు మనకిచ్చినదంతా గుర్తించాలి.

**వస్తువులు**

1. దృశ్య పరికరాలు: పరిచయం ఏకపాత్రాభినయం
2. దృశ్య పరికరాలు: సాధారణమైన సాకులు పాత్రాభినయం
3. దృశ్య పరికరాలు: 2–5 సెట్లు కత్తిరించిన కార్డులు (ఒక్కొక్క సెట్‌లో 24 కార్డులు)
4. విద్యార్థి సహకారి వి. స. (ఐచ్ఛికం)
   ఎ. మత్తయి సువార్త బైబిల్ అధ్యయనం
   బి. మన సాకులను అధిగమించడం

## పరిచయం

**పెద్ద బృందంతో చేయాల్సినది – ఏకపాత్రాభినయం**

***నిర్వాహకునికి సూచనలు***: *క్లాసు ఆరంభించడానికి ముందు, కింద ఉన్న* ***దృశ్య పరికరాలు*** *ఏకపాత్రాభినయం చదవమని ఒకరిని సిద్ధపడమనండి.*

ఒక విశ్వాసి తన ధ్యానసమయంలో ఉన్నాడు. అతడు మత్తయి 25:14–30 చదివాడు. తరువాత అతడు ఇలా అంటున్నాడు,

‘నేను దేవునికోసం గొప్ప కార్యాలు చేయడానికి ఐదు తలాంతులు పొందిన దాసునిలా ఉండాలని కోరుకుంటాను. కాని ఒక్క తలాంతు పొందిన సేవకుని చూచి జాలిపడతాను. ప్రభువు అతనితో కఠినంగా వ్యవహరించాడని నేను అనుకున్నాను. కాని నా విషయానికి వచ్చేసరికి అది కూడా లేదు. ఎందుకంటే నాకు దేవుని సేవ చేయడానికి, ఆయన కోసం పనిచేయడానికి అసలు ఏ తలాంతు లేక ప్రత్యేకవరం లేదు. అంతేకాక నేను చాలా పేదవాడ్ని. వాస్తవానికి నాకే చాలా అవసరాలున్నాయి కాబట్టి నేను ఎవరికీ సహాయం చేయలేను. అయ్యో, ప్రభువా, వాడడానికి కొన్ని తలాంతులు ఇచ్చి నాకు సహాయం చేయుము…’’

- ఈ నాటికలో మీరు ఏమి చూసారు?
- ఆ పేద విశ్వాసి ఏమంటున్నాడు?
- తన గ్రహింపు సరియైనదేనా?
- అతడు ఆవిధంగా ఎందుకు ఆలోచించాడు?

## బైబిల్ అధ్యయనం

**చిన్న బృందంతో చర్చ** వి. స.

మత్తయి 25:14–30 చదవండి.

16–18 వచనాలు

- దాసులు తమ తలాంతులతో ఏమి చేసారు?
- తలాంతులు ఉపయోగించిన దాసులతో లేక తన తలాంతును దాచిన దాసునితో మిమ్మల్ని మీరు గుర్తించగలరా?

19-23 వచనాలు

- తిరిగి వచ్చిన తర్వాత యజమాని ఏమి చేసాడు?
- తమ తలాంతులను రెట్టింపు చేసినవారితో అతడు ఏమన్నాడు?

24-28 వచనాలు

- తన తలాంతును దాచిన దాసునితో సమస్య ఏమిటి?
- యజమాని అతనితో ఏమన్నాడు?
- అనేకమంది విశ్వాసులు తమ తలాంతులను ఎందుకు ఉపయోగించరని మీరు అనుకుంటున్నారు?
- మనమేం చేయగలం?

**నివేదించే సమయం**

## మన సాకులను అధిగమించడం

**పెద్ద బృందంతో చేయవలసినది – సామాన్యమైన సాకులు పాత్రల నాటిక**

***నిర్వాహకునికి సూచనలు***: *5గురు వాలంటీర్లను అడగండి. ప్రతి వాలంటీర్ ఒక సామాన్య సాకు **దృశ్య పరికరం** చదవమని చెప్పండి.*

**వృద్ధుడైన వ్యక్తి:** ఆహా నేను యువకుడనైతే ఎంత బాగుండేది! అప్పుడు నాకున్న తలాంతులతో ప్రభువు సేవచేయడానికి శక్తి వుండేది కదా! ఇప్పుడు నేను చాలా ముసలివాడిని, అలసిపోయివున్నాను.''

**యువకుడు:** ''అయ్యో, నేను ముసలివాడినయితే ఎంత బాగుండేది! అప్పుడు నాకు ఎక్కువ పేరుండేది. నా తలాంతులతో నేను నిజంగా ప్రభువు సేవ చేయడానికి ప్రజలను నడిపించేవాడిని. నేను యువకుడ్ని కాబట్టి ఇప్పుడు అది చాలా కష్టమైన పని.''

**వ్యాపారస్తుడు:** ''నాకు మరింత సమయం ఉంటే ఎంత బాగుండును! ఇతరులకు సహాయం చేయడానికి సమయం కూడా లేనంత తీరికలేని పని ఉంది.''

**విద్యలేని వ్యక్తి:** ''అయ్యో నేను చదువుకుని ఉంటే ఎంత బాగుండేదో! వేదాంతగూర్చి నాకేమీ తెలియదు. పాస్టరుగారు బైబిల్ కాలేజీకి వెళ్ళి తర్ఫీదు పొందారు కాబట్టి ఆయన మాత్రమే ఇతరులకు నిజంగా సహాయం చేయగలడు.''

**పేదవాడు:** ''ఆహా, నా దగ్గర ఎక్కువ డబ్బు ఉంటే ఎంత బాగుండేది! అప్పుడు నేను నిజంగా ప్రభువు సేవ చేసేవాడ్ని. ఇప్పుడైతే నాకు నేను సహాయం చేసుకోలేని పేదవాడిగా ఉన్నాను.''

**చిన్న బృందంతో చర్చ** వి. స.

- ఈ సాకులలోనుండి మీ సంఘంలో ఇతరులనుండి తరచుగా మీరు వినే సాకులు ఏవి?
- ఈ సాకుల్లో మీరెప్పుడైనా ఉపయోగించినవి ఏవి?
- తన తలాంతును దాచిపెట్టిన దాసుని సాకు ఏమిటి? *(యజమాని కఠినుడు. తాను తప్పు చేస్తానేమో అని అతడు భయపడ్డాడు.)*
- ఈ సాకు యజమానుడు అంగీకరించాడా? *(లేదు.)*
- మనం చెప్పే సాకులు దేవుడు అంగీకరిస్తాడని మీరు అనుకుంటున్నారా?
- ఈ సాకులను అధిగమించడానికి మనం ఏమి చేయగలం?

## దేవుడు మనకిచ్చినదంతా మనం చూడడం ఆరంభించాల్సివుంది

**పెద్దబృందంతో చర్చ**

చాలా తరచుగా మనం సాతాను అబద్ధాలను విని మనకు ఏమీ లేదని నమ్ముతాం. మనలను మనం ఇతరులతో పోల్చుకుని మనదగ్గర ఏమి లేవో మాత్రమే మనం చూడగలగుతాం. ఈ రోజు దేవుడు మనకిచ్చినవన్నీ మనం మరలా చూడబోతున్నాం.

మనం మరింత స్పష్టంగా ఆలోచించడానికి సహాయం చేసేలా, మనం మూడు వర్గాలను పరిగణలోకి తీసుకుందాం: లోపటి స్వాభావికమైనవి, బయట స్వాభావికమైనవి, ఆత్మీయమైనవి.

1. **లోపట స్వాభావికమైనవి** అంటే దేవుడు మనకిచ్చిన వరములు, సామర్థ్యాలన్నీ సూచిస్తున్నవి. ఉదాహరణకు: మాట్లాడగలగడం, నిర్ణయాలు తీసుకోగలగడం, ఆహారం వండగలగడం, అగ్ని మండిరచగలగడం.
2. **బయట స్వాభావికమైనవి** అంటే మీ సమాజంలో దేవుడు మీకిచ్చిన వనరులన్నింటినీ సూచిస్తుంది. ఉదాహరణకు: నీరు, నేల, సూర్యుడు, స్కూళ్ళు.
3. **ఆత్మీయమైనవి** అంటే మనకు దేవునితో ఉన్న అనుబంధవల్ల మం కలిగివున్నవన్నిటినీ సూచిస్తుంది. ఉదాహరణకు: అద్భుతాలు, ప్రార్థన, దేవుని శక్తి.

***నిర్వాహకునికి సూచనలు**: తరువాతి కార్యక్రమం చేయడానికి ముందు ఈ మూడు వర్గాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని క్లాసులోని వారందరూ స్పష్టంగా అర్థం చేసుకునేటట్లు చూచుకోండి.*

**చిన్న బృందంతో చేసే కార్యక్రమం**

***నిర్వాహకునికి సూచనలు**: క్లాసును బృందాలుగా విభజించి వారికి **దృశ్య పరికరాలు** సెట్‌లో వనరుల కార్డులు ఇవ్వండి.*

ప్రతి బృందం ఇది చేయాలి:

వనరుల కార్డులను రెండు గుంపులుగా వేరు చేయాలి:

1. సమాజంలో మాకు ఉన్న వనరులు
2. సమాజంలో మాకు లేని వనరులు

మీ సమాజంలో ఉన్న మరొక 5 విషయాలను ఆలోచించండి. వాటిని ఒక కార్డుమీద రాయండి (*మనం ఇంతకు ముందు చర్చించిన మూడు వర్గాల వనరులను పరిగణించమని వారికి జ్ఞాపకం చేయండి*). ఏ బృందంవారైనా వారి వనరులన్నీ ''మాకు లేని వనరులు'' అనే దానిలో ఉన్నాయా?

మాకేమీ లేవు అని భావించడం సులువే అయినా, దేవుడు మనలను దీవించాడనేది సత్యం. ఆయన మనకు చాలా ఇచ్చాడు. మనకు లేనివాటినిగూర్చి ఆలోచించడం మాని, దేవుడు మనకు ఇప్పటికే ఇచ్చినవాటిని మనం వాడాల్సివుంది.

మత్తయి 25:20-23 మరలా చదవండి.

- దేవుడు మనకు ఇచ్చిన వాటిని మనం వాడినప్పుడు ఏమి జరుగుతుంది? (ఆయన సంతోషిస్తాడు. ఆయన మరిన్ని మనకు ఇస్తాడు.)
- దేవుడు మనకు ఇచ్చినవన్నీ మనం వాడుతున్నామా?
- దేవుడు మనకిచ్చినవన్నీ మరింత మెరుగ్గా వాడేవారిగా మనం అవ్వాలంటే ఏమి చేయాలి?

# రైతులు

## పెద్ద బృందంతో చర్చ

చాలా తరచుగా మనలో ఉన్న వనరులు బయట ఉన్న వనరులకన్నా మరి ముఖ్యమైనవి. మన స్వాభావిక వనరులను ఆత్మీయ వనరులు అనేకరెట్లు వృద్ధి చేయగలవు కాబట్టి ఆత్మీయ వనరులు మరింత ముఖ్యమైనవి అని క్రైస్తవులుగా మనం గ్రహిస్తాం కూడా.

కింది కథ చదవండి:

కరీబియన్ దీవుల్లో ఒకటైన కోస్టాంజాలో భూమి చాలా సారవంతంగా ఉంటుంది. నీళ్ళు సమృద్ధిగా ఉంటాయి, వాతావరణం కూడా పంటలు పెంచడానికి చక్కగా ఉంటుంది. రెండవ ప్రపంచయుద్ధం తర్వాత, జపాన్‌లోని క్లిష్టపరిస్థితులనుండి తప్పించుకుంటున్న జపానీయులు ఈ ప్రాంతంలోకి వచ్చేసారు. వాళ్ళు అక్కడికి వచ్చేసరికి, వాళ్ళు ధరించిన వస్త్రాలు తప్ప వారికి ఏమీ లేవు. వాళ్ళు అక్కడున్న స్థానికులతో నివసించి వారితో కలసి సేద్యం చేసారు. ఇరువురూ పేదలే, జీవించడానికి పోరాడుతున్నవారే. 20 సంవత్సరాల తర్వాత జపానీయులైన రైతులు ధనవంతులయ్యారు. వాళ్ళు విశాలమైన, అందమైన ఇళ్ళు కట్టుకున్నారు. అయితే స్థానిక రైతులు మాత్రం ఇంకా పేదవారుగా, తినడానికి తగినంత పండిరచడానికి ఇంకా పోరాడుతూ ఉన్నారు.



- ఇది ఎలా సాధ్యం?
- ఏమి జరిగింది?

రెండు గుంపులవారికీ ఒకే భౌతిక వనరులు ఉన్నాయి –అవి బయటి వనరులు. తేడా ఎక్కడుందంటే వారి లోపలి వనరులు అంటే వారి ఆలోచనలలోనే. పరిస్థితులు కష్టంగా ఉన్నా మనం ఎల్లప్పుడూ కష్టపడి పనిచేయాలి, ఎట్టి పరిస్థితిలో నిరాశపడకూడదు అని జపానీయులు నమ్మారు. తమ జీవితాలు ఎన్నటికీ మారవని స్థానిక రైతులు నమ్మారు. తమ తండ్రులు, వారి తండ్రులు కూడా పేదవారే కాబట్టి తాము కూడా పేదవారిగానే ఉంటామని వాళ్ళు నమ్మారు. తాము పేదవారుగా ఉండడమే విధి అని వాళ్ళు నమ్మారు కాబట్టి వాళ్ళు కష్టాలను జయించడానికి ప్రయత్నించలేదు.

- ప్రజలు ఆలోచించే విధానం ఎంత ప్రాముఖ్యమైనది? ‘ఆలోచించడం’ అనేది ఏ వర్గపు వనరుల్లోకి వస్తుంది?
- ఈ కథనుండి మనం ఏమి నేర్చుకోగలం?

***నిర్వాహకునికి సూచనలు***: *ఆ భూమి అంతా ఒకటే అని క్లాసులోనివారు అర్థం చేసుకునేందుకు సహాయం చేయండి. తేడా అంతా వాళ్ళ నమ్మకాలు, ఆలోచనలలోనే ఉంది. స్థానిక రైతులకు ఉన్న స్వాభావికమైన బయటి వనరులకంటే మెరుగైన వనరులు జపానీయులకు లేవు. జపానీయులకు ఉన్న లాభం ఏమిటంటే వారికి ఉన్న ‘స్వాభావికమైన లోపలి వనరులు’. మన ఆలోచనలను, నమ్మకాలను ప్రభావితం చేయడానికి దేవుని వాక్యాన్ని మనం వాడితే, మనకు కూడా మంచి ‘స్వాభావిక లోపలి వనరులు’ ఉండగలవు.*

## తలపోయడం, అన్వయం

దేవుడు మీకు ఇచ్చినవాటిగూర్చి ఆలోచించి ప్రార్థించండి. ‘మనకున్న వనరులు’ అనే వర్గంలోనివి, తలాంతుల ఉపమానం, రైతుల కథలోని కార్డులన్నీ పరిగణించండి. దేవుడు మీకిచ్చిన వనరులన్నీ చూసి, వాటిని ఆయన మహిమకోసం వాడునట్లు సహాయం చేయమని దేవుని ప్రార్థించి, వేడుకొనండి.

# పాఠం 5: సాతాను అబద్ధికుడు

**ముఖ్యమైన తలంపు**

పని, నిరీక్షణ/ఆశ, మానవత్వం, సృష్టివంటి మన ప్రాథమిక విశ్వాసాలకు సంబంధించిన విషయాల స్థాయిలో కూడా సాతాను అబద్ధాలు చెప్తాడు. వాడి అబద్ధాలు మనలను పేదరికంలో ఉంచుతాయి.

**వస్తువులు**

1. దృశ్య పరికరాలు: అబద్ధం కార్డులు –8
2. గుర్తులు పెట్టే చిన్న వస్తువులు – అబద్ధం కార్డులమీద పెట్టడానికి –ఆకులు, పిక్కలు, గోళీలు లేక టూత్‌పిక్స్ వంటివి.

## పరిచయం

ఎవరైనా మీకు ఎప్పుడైనా అబద్ధం చెప్పారా? మీరు దాన్ని నమ్మారా? ఏమి జరిగింది? అది ఆ వ్యక్తితో మీకున్న అనుబంధంపై ఎలాంటి ప్రభావం చూపింది? (*ఇంకా ముందుకెళ్ళే ముందు కొద్దిమంది అనుభవాన్ని చెప్పనివ్వండి. మీరు కూడా ఒక అబద్ధాన్ని నమ్మి దాని ఆధారంగా చేసిన పనులనుగూర్చి పంచుకోవాలనుకుంటే చెప్పవచ్చు.*) అబద్ధాలు నిజంగానే మనమీద ప్రభావం చూపుతాయి. మనం ఒక అబద్ధాన్ని నమ్మి దానిప్రకారం ప్రవర్తించినపుడు, మనం చేసిన పనులనుబట్టి విచారించాల్సి రావచ్చు. అబద్ధాలు మనకు ఎలాంటి హానిచేస్తాయని బైబిల్ చెబుతుందో చూద్దాం రండి.

**పెద్ద బృందంతో చర్చ**

యోహాను 8:44.

- ఈ వచనం అపవాదిని ఏమని వర్ణిస్తుంది? (*హంతకుడు, సత్యం లేనివాడు, అబద్ధికుడు, అబద్ధమునకు జనకుడు.*)
- సాతాను చెప్పే అబద్ధాలకు కొన్ని ఉదాహరణలు ఏవి?
- నేడు సాతాను అబద్ధాలు మనపై ప్రభావం చూపుతాయా?

సాతాను అబద్ధికుడు! కాని దేవునిగూర్చి, 'నీ వాక్య సారాంశము సత్యం. నీవు నియమించిన న్యాయవిధులన్నియు నిత్యము నిలచును' అని కీర్తన 119:160 చెబుతుంది.

దేవుని వాక్యం మనం ఎల్లప్పుడూ నమ్మగలిగే సత్యం. అయితే సాతాను అబద్ధాలకు తండ్రి. ఆదినుండి వాడు అబద్ధాలు చెప్పాడు, నేటికీ అబద్ధాలను కొనసాగిస్తున్నాడు. మనం పేదరికంలో, ఆకలితో ఉండాలని సాతాను కోరుకుంటాడు. మనం దేవుని నియమాలను పాటిస్తే దేవుడు మనల్ని ఆశీర్వదిస్తాడని వాడికి తెలుసు. అలా జరగడం వాడికి ఇష్టం ఉండదు. అందుకే వాడు మనకు అబద్ధాలు చెబుతాడు.

## సాతాను ఎలాంటి అబద్ధాలు చెబుతాడు?

**పెద్ద గుంపుతో చేసే కార్యక్రమం**

సాతాను మనతో అనేక విధాలుగా అబద్ధాలు చెబుతాడు. మనం పేదవాళ్ళుగానే ఉండేలా వాడు చెప్పే కొన్ని అబద్ధాలను ఈరోజు మనం సమీక్షించుదాం.

***నిర్వాహకునికి సూచనలు***: *అబద్ధాల కార్డులన్నీ పరిశీలించండి.* ***నిర్వాహకునికి సూచనలు:*** *అన్ని అబద్ధాల కార్డులు,* ***దృశ్య పరికరాలను*** *నేలమీద (లేక గోడమీద) ఉంచండి. ఆ అబద్ధాలను క్లాసులోనివారు అర్థం చేసుకునేటట్లు చూచుకోండి. సత్యాలనుగూర్చి అప్పుడే చర్చించకండి. వాళ్ళ*

*సమాజంలో సాధారణంగా చెప్పే అబద్ధాలను గుర్తించడానికి వాటిపై గుర్తులు ఉంచమనండి (ఆకులు, పిక్కలు, టూత్‌పిక్స్, గోళీలు ఉంచమనండి... లేకపోతే గోడమీద అంటిస్తే వాటిపై పెన్నుతో గుర్తించమని చెప్పండి.).*

| **సాతాను చెప్పే అబద్ధాలు** | **దేవుని సత్యం** |
|---|---|
| పని అనేది ఒక శాపం. అది ఒక మోయలేని భారం. ఎంత తక్కువ సాధ్యమైతే అంత తక్కువ పనిచేయడం మంచిది.<br> | మనం పనిచేయడానికే రూపించబడ్డాం. పాపంలో పడకముందు ఆదాము పనిచేసాడు (ఆది 2:15). పని మన గౌరవానికి సూచన. దేవుని మహిమపరచడానికి అది ఒక మార్గం (ఎఫెసీ 4:28; కొలస్సీ 3:23). |
| మనం పేదలుగా పుట్టాం, పేదలుగానే మరణిస్తాం.<br> | మనం దేవునికి విధేయులుగా ఉంటే ఆయన మనలను ఆశీర్వదిస్తాడు (ద్వితీ 30:15–16; యోహాను 14:23). |
| మనం పేదవాళ్ళం కాబట్టి మనం ఇవ్వనవసరం లేదు. ఇతరులే మనకు ఇవ్వాలి.<br> | అత్యంత పేదలు కూడా ఇవ్వడానికి సాకు చెప్పకూడదు (మార్కు 12:41–44; 1రాజులు 17:7–14). పౌలు కాలంలోని నిరుపేదలైన మాసిదోనియావారు కానుకలు ఇచ్చారు (రోమా 15:26). దేవునికి మొదటిస్థానం ఇవ్వనందుచేత ఆ ప్రజలు ఆశీర్వదించబడడం లేదని మలాకీ గ్రంథంలో దేవుడు చెబుతాడు. తాను వారికి ఆజ్ఞాపించినట్లు ఆయనకు ఇచ్చి పరిశోధించి చూడమని ఆయన వారికి చెప్పాడు (మలాకి 3:8–12). దేవుడు మనకు సమస్తం ఇచ్చాడని, మనకు అవసరమైనవన్నీ ఇవ్వడానికి ఇష్టపడుతున్నాడని గుర్తించి మనం ఇవ్వాలి. |
| దేవుడు ఆత్మీయమైన విషయాలనుగూర్చి మాత్రమే శ్రద్ధ వహిస్తాడు.<br> | దేవుడు మన జీవితాలలోని అన్ని విషయాలనుగూర్చి శ్రద్ధగలిగి వున్నాడు (1కొరింథి 10:31). పాపంలో పడినప్పుడు (పతనంలో) అన్ని విషయాలు వ్యర్థమైపోయాయి (రోమా 8:21,22). కాబట్టి మన జీవితాలలోని అన్ని విషయాలను తిరిగి తనతో సమాధానపరచుకోవాలని ఆయన కోరుతున్నాడు (కొలస్సీ 1:19–20). |

| | |
|---|---|
| మన పొరుగువారికి సువార్త చెప్పమని మాత్రమే దేవుడు కోరుకుంటున్నాడు. మనం వారి భౌతిక అవసరాలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు.<br> | దేవుడు మన పొరుగువారిని ప్రేమించాలని చెప్పాడు. ఆయన గొర్రెలను, మేకలనుగూర్చి వివరించినపుడు, ప్రేమ అంటే ఆహారం, నీళ్ళు, ఆశ్రయం ఇవ్వడం అని మనకు జ్ఞాపకం చేసాడు (మత్తయి 25:31-46). మనకు పొరుగువాడు ఎవడు అని ఆయనను ప్రశ్నించినపుడు, యేసు మంచి సమరయుని కథ చెప్పాడు. అందులో దారిలో గాయాలపాలై పడివున్న అపరిచితునికి మంచి సమరయుడు ఆహారం, వైద్య సహాయం చేసాడు (లూకా 10:25-37). |
| ఎవరొకరు మనకు ఆర్థిక సాయం చేయకపోతే మన జీవితాలు మార్చుకోవడం మనవల్ల కాదు.<br> | దేవుడు మనలను ఇప్పటికే ఆశీర్వదించాడు. మనం కళ్ళు తెరచి దేవుడు ఇప్పటికే మనకిచ్చినవాటినన్నిటినీ చూచి వాటిని వాడుకోవడం మొదలుపెట్టాలి (2రాజులు 4:1-2). దేవుడు మనకిచ్చినవాటిని వాడి, ఇతరులను ఆశీర్వదిస్తే, ఆయన మనలను ఆశీర్వదిస్తాడు (మత్తయి 25:14-30). రెండవ కరదీపికలో ఆలోచనలు చెప్పి ప్రజలకు సహాయం చేసిన శ్రీమతి లీ గురించి మనం చెప్పుకున్నాం. ఈరోజు వితంతువులకు మామా నికోల్ చేసిన సహాయాన్నిగూర్చి విన్నాం. మార్పు తీసుకురావాలంటే ముఖ్యమైనది ఆర్థిక సంబంధమైన విషయాలు కాదని ఈ కథలు మనకు జ్ఞాపకం చేస్తున్నాయి (కీర్తన 119:72). |
| కొందరు ఇతరులకంటే మెరుగ్గా ఉంటారు. మనం ముఖ్యమైన వాళ్ళం కాదు.<br> | మనందరం దేవునిచేత ప్రత్యేకంగా చేయబడ్డాం (కీర్తన 139:13-16). తన కుమారుని మనకోసం మరణించేటట్లుగా పంపించేటంతగా దేవుడు మనలో ప్రతి ఒక్కరినీ ప్రేమిస్తున్నాడు. ఆయన రాజ్యంలో గొప్పవారు, తక్కువవారు అనే బేధం లేదు (గలతీ 3:26-28). మనం ఎలా ఉండాలని ఆయన కోరుతున్నాడో ఆప్రకారమే ఆయన మనలో ప్రతివారిని సృష్టించాడు. అంతేకాక ప్రతి వ్యక్తి పట్ల ఆయనకు ఒక ప్రత్యేకమైన ఉద్దేశం ఉంది (ఎఫెసీ 2:10). |
| సువార్త సందేశం కేవలం మన ఆత్మీయ జీవితాలను మాత్రమే ప్రభావితం చేస్తుంది.<br> | కేవలం ఆత్మీయ విషయాలలో మాత్రమే కాక జీవితంలోని అన్ని విషయాలలో మనం దేవునితో సమాధానపడడానికి యేసు మరణించాడు (కొలస్సీ 1:19-20; 1కొరింథి 10:31). |

- సాతాను మనకు చెప్పే మరొక 2 సాధారణమైన అబద్ధాలనుగూర్చి మీరు ఆలోచించగలరా? (*వాటిని ఖాళీగా ఉన్న రెండు కార్డులపై రాయండి.*)

### చిన్న బృందంతో చేయాల్సినది

***నిర్వాహకునికి సూచనలు**: ముగ్గురు లేక నలుగురు ఉండే బృందాలుగా క్లాసును విభజించండి. వాళ్ళకు 1 లేక 2 అబద్ధం కార్డులు ఇచ్చి, పైన ఉన్న పట్టికలోని సత్యం వైపున ఉన్న వచనాలను వాళ్ళకు చెప్పండి. ఆ అబద్ధాలకు సరిపోయే దేవుని సత్యాన్నిగూర్చి ఆ వచనాలను చూచి వాళ్ళు మాట్లాడుకునేందుకు కొన్ని నిమిషాలు సమయం ఇవ్వండి.*

### నివేదించే సమయం

***నిర్వాహకునికి సూచనలు:** పైన ఇచ్చిన పట్టికలోని ఏ సత్యాలైనా చిన్న బృందాలు చర్చించకపోతే, వాటిని ఎత్తి చూపడం మర్చిపోకండి.*

## ముగింపు

సాతాను మనకు అనేక విషయాలనుగూర్చి అబద్ధాలు చెబుతాడని మనం చూసాం. వాని అబద్ధాలు మనకు దేవునితో, ఇతరులతో, సృష్టితో ఉన్న సంబంధంలో బీటలు సృష్టిస్తాయి. వాని అబద్ధాలు మనలను పేదరికంలో ఉంచేస్తాయి. కాని దేవుని మాటలు సత్యమైనవి! తరువాతి పాఠంలో మనం దేవుని సత్యాలను, ఆ సత్యం మనలను స్వతంత్రులను చేసి దేవుని ఆశీర్వాదాలను అనుభవించేటట్లు చేస్తుందో చూడబోతున్నాం.

# పాఠం 6: దేవుని సత్యం మనలను స్వతంత్రులను చేస్తుంది

**ముఖ్యమైన తలంపులు**

1. సత్యం మనలను సాతాను అబద్ధాలనుండి స్వతంత్రులను చేస్తుంది కాబట్టి క్రైస్తవులముగా మనం సత్యాన్ని ఎరగాలి.
2. దేవుని సత్యం జీవితంలోని అన్ని విభాగాలలో ఫలభరితులమయ్యేటట్లు చేయగలదు.

**పరికరాలు**

1. దృశ్య పరికరాలు: అబద్ధం కార్డులు – 8

## సాతాను అబద్ధాల ప్రభావం

**పెద్ద బృందంలో చర్చ**

గత పాఠంలో సాతాను మనకు చెప్పే అనేకమైన అబద్ధాలను మనం కనుగొన్నాం. సాతాను చెప్పే అబద్ధాలు మన జీవితాలపై చాలా ప్రభావం చూపించే అవకాశం ఉంది.

కింది కథ చదవండి:

మేము పనిచేసిన అనేక ప్రదేశాలలో, ప్రజలు నది దగ్గరకు వెళ్ళి నీళ్ళు తెచ్చుకోవాల్సి వచ్చేది. వాళ్ళున్న గ్రామాన్నిబట్టి, వాళ్ళు సుమారు 5 కిలోమీటర్ల దూరం నడిచేవారు. తమ గ్రామాల్లో నీళ్ళు ఉండడంగూర్చి వాళ్ళు కలలు కనేవాళ్ళు. వాళ్ళు కూడుకుని, దేవుడు తమకు నీళ్ళు ఇవ్వాలని ప్రార్థించేవారు. కాని ఏ సంస్థవాళ్ళూ వారికి బావులు తవ్వడానికి ముందుకు రాలేదు. కాబట్టి వాళ్ళు నీళ్ళకోసం నది దగ్గరకు నడవక తప్పలేదు.

ఒక సంవత్సరం, అక్కడి సంఘాలలో ఒక సంఘంవారు (ఈ కార్యక్రమంలో వారు గీసిన) తమ సామాజిక పటాన్ని చూసి, తాము తవ్వి నీళ్ళను కనుగొనగలమేమో అని దేవుడు తమను ప్రేరేపిస్తున్నట్లు భావించారు. కాబట్టి వాళ్ళు తవ్వారు. వాతావరణం చాలా వేడిగా ఉంది కాబట్టి ఒక వ్యక్తి 15 నిమిషాలు మాత్రమే తవ్వగలిగేవాడు. తరువాత మరొక వ్యక్తికి అప్పగించేవాడు. కాని 20నుండి 30 మంది సహాయంతో, ఒక్కరిమీదే అధిక భారం పడలేదు. ఆ రోజు ముగిసేసరికి వాళ్ళు నీళ్ళు దొరికేటంత లోతు తవ్వగలిగారు. వాళ్ళు ఆశ్చర్యపోయారు! తరువాత వారాంతంలో మరొక బావిని తవ్వారు, ఆ తరువాత మరొక బావి తవ్వారు. ప్రతి ఒక్క వ్యక్తి కేవలం 15 నిమిషాలు పనిచేస్తే, ఒక్క రోజులోనే ఒక బావి తవ్వగలిగారు.

ఇతర గ్రామాలవారు జరిగిన సంగతిని విని వాళ్ళు కూడా బావులు తవ్వడం ఆరంభించారు. వాళ్ళకు కూడా నీళ్ళు దొరికాయి. ఈరోజు ఆప్రాంతంలో సుమారు 200 బావులు ఉన్నాయి. వాటిలో ఎక్కువశాతం సంఘాలకు మరిన్ని వనరులు రావడంద్వారా వాటిని మెరుగుచేసుకున్నారు.

అనేక సంవత్సరాలుగా, అనేక తరాలుగా, ప్రజలు బావి కావాలని కోరుకున్నారు. వాళ్ళు బావికోసం ప్రార్థించారు. అయినా బావి తవ్వడం ఒక్కరోజు పని అంతే! వాళ్ళకు బావులు లేకుండా అడ్డగించింది ఏమిటి? అది వారి సామర్థ్యం కాదు. వాళ్ళు తవ్వాలని ఒకసారి నిర్ణయించుకున్న తర్వాత సులువుగానే చేసేసారు. వాళ్ళు సోమరులని కూడా కాదు, వాళ్ళు కష్టపడి పనిచేసే ప్రజలు. వాళ్ళు బావి తవ్వకుండా ఆపింది వారి నమ్మకాలు. బాగా ఎక్కువ వనరులు (డబ్బులు) ఉన్నవాళ్ళు వచ్చి బావులు తవ్వుతారు అని వాళ్ళు పూర్తిగా నమ్మారు. కాబట్టి అనేక తరాలుగా వాళ్ళు ఒక బావికోసం ఎదురుచూస్తూ ఉండిపోయారు. కాని వారి సమస్యకు సమాధానం కేవలం ఒక్కరోజు పనే.

- తప్పుడు నమ్మకాలు ప్రజలపై ఎలాంటి ప్రభవాన్ని చూపుతాయి?
    - *వాళ్ళు తమకు తాము బావి తవ్వకుండా ఉన్నందున నీళ్ళకోసం చాలా దూరం నడవాల్సి వచ్చింది.*
- మార్పుకు కారణం ఏమిటి?
    - *దేవుని విధేయత చూపడానికి ఇష్టపడడం*

***నిర్వాహకునికి సూచనలు***: *ఏమి జరుగుతుందో అని కాక, దేవుడు వాళ్ళను బావి తవ్వమన్నాడు అనే విషయాన్ని క్లాసులోనివారు చూడడానికి సహాయం చేయండి. వాళ్ళ నమ్మకాలు మారడానికి ముందే వాళ్ళు విధేయత చూపించాల్సిన అవసరం ఉంది. వాళ్ళు దేవుని మాట విని, దానికి విధేయత చూపడంద్వారా ఆ అబద్ధాన్ని జయించి తమ సమాజాలలో మార్పు చూడగలిగారు.*

మరలా ఒక్కొక్క అబద్ధం కార్డును చూడండి. ప్రతి అబద్ధానికి, అబద్ధాన్ని నమ్మేవాడు, దేవుని సత్యాన్ని నమ్మేవానికి ఉన్న భేదాన్ని చూడండి. ఉదాహరణకు, 1 – పని ఒక శాపం. పని శాపం అని నమ్మేవాడు కష్టపడి పనిచేయడు. ఆరోజు తినడానికి సరిపడినంత పనిచేసి ఆపేస్తాడు. వాళ్ళు పని చేయడంలో సంతోషించకుండా, సాధ్యమైనంత తక్కువ పనిచేయడానికి మార్గాలకోసం వెదుకుతారు. అయితే పని చేయడం మన గౌరవానికి సూచన అని, దేవుని మహిమపరచే ఒక మార్గమని ఒకరు నమ్మితే అప్పుడు వారు కష్టపడి పనిచేస్తారు. వారి ప్రయాసవల్ల వాళ్ళు మరింత సంపాదించగలుగుతారు. కష్టంగా ఉన్న పరిస్థితులలో కూడా వాళ్ళు నిలబడగలిగి, త్వరగా ఓటమిని అంగీకరించేవారుగా కాకుండా ఉంటారు.

**చిన్న బృందంతో చర్చ**

ఈ కింది అబద్ధాలను చూడండి. అబద్ధం ప్రభావం, సత్యాన్ని నమ్మితే వచ్చే ప్రభావాన్నిగూర్చి చర్చించండి.

| అబద్ధం | అబద్ధాన్ని నమ్మితే వచ్చే ప్రభావం | సత్యం | దేవుని సత్యం తెచ్చే ప్రభావం |
|---|---|---|---|
| పని ఒక శాపం, మోయలేని భారం. సాధ్యమైనంత తక్కువ పని చేయడం మంచిది | *మేము కష్టపడి పని చేయం* | పని మన గౌరవానికి సూచన, దేవుని మహిమపరచడానికి ఒక మార్గం. | *మనం కష్టపడి పనిచేయాలి, ఓటమిని అంగీకరించకూడదు. మంచి వైఖరి కలిగివుండాలి. ఇది మనం మరింత సంపాదించడానికి నడిపిస్తుంది.* |
| మనం పేదవారిగా పుట్టాం, పేదవారిగానే మరణిస్తాం. | *మేము మారడానికి ప్రయత్నం చేయం.* | మనం దేవునికి విధేయులమైతే ఆయన మనలను ఆశీర్వదిస్తాడు. | *దేవునికి విధేయులమవ్వడానికి ప్రయత్నించి ఆయన ఆశీర్వాదాలను పొందుతాం.* |
| మనం నిరుపేదలం కాబట్టి మనం ఇవ్వనక్కరలేదు. ఇతరులే మనకు ఇవ్వాలి. | *మేము ఇవ్వం. దశమభాగాలు తక్కువగా ఉంటాయి. దానమిచ్చేవారికోసం ఆశిస్తాం. ఆధారపడే మనస్తత్వం కలిగివుంటాం. మేం ఎదురుచూస్తున్నపుడు ఏదీ జరగదు.* | దేవుడు మనకు అన్నిటినీ ఇచ్చాడని గుర్తించి మనం ఇచ్చేవాళ్ళుగా ఉండాలి. ఆయన మనకు అవసరమైనవన్నీ ఇస్తాడు. | *మనకున్న వనరులు కేవలం డబ్బు అని మాత్రమే మనం చూడం. మనం త్యాగాలు చేసి, ఏదొకటి జరిగేటట్లు ఇచ్చేవారుగా ఉంటాం.* |
| దేవుడు కేవలం ఆత్మీయమైన విషయాలనే పట్టించుకుంటాడు. | *మనం మిగిలిన విషయాలను అంటే పని, కుటుంబం, ఆరోగ్యం, సామాజిక సమస్యలను నిర్లక్ష్యం చేసి ప్రార్థన, ప్రసంగాలు, మొదలైనవాటిపై దృష్టిపెడతాం.* | మన జీవితంలోని అన్ని విషయాలనుగూర్చి దేవుడు పట్టించుకుంటాడు. | *మన పని, కుటుంబం, ఆరోగ్యం సమాజంకోసం ఆయన చిత్తమేమిటో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తాం. మనం విధేయత చూపేకొద్దీ, మన జీవితంలోని అన్ని విషయాలు దేవుడు ఉద్దేశించినట్లుగా మారుతూ ఉంటాయి. ఇతరులు మన మంచి జీవితాలను చూచి తమకు కూడా అది కావాలని కోరుకుంటారు* |
| మన పొరుగువారికి సువార్త అందించాలని మాత్రమే దేవుడు | *మేము సువార్త ప్రకటిస్తాం కాని భౌతిక అవసరాలు పట్టించుకోం.* | మన పొరుగువారిని ప్రేమించమని దేవుడు మనకు చెప్పాడు. | *మనం వారి భౌతిక అవసరాలు తీరుస్తాం. ప్రజలు దేవుని ప్రేమను* |

| | | | |
|---|---|---|---|
| కోరుకుంటాడు. మనం వారి భౌతిక అవసరాలను పట్టించుకోనక్కర లేదు. | *దేవుడు వాళ్ళను ప్రేమిస్తున్నాడని మేము ప్రజలకు చెబుతాం కాని వాళ్ళు తరచుగా మా మాటలు నమ్మరు.* | | *అనుభవించి, సువార్త వినడానికి మరింతగా ముందుకు వస్తారు.* |
| వేరొకరు ఆర్థిక సహాయం చేస్తేనే గాని మా జీవితాలు మార్చుకోలేము. | *మేము ఏమీ చేయకుండా ఆశగా చూస్తుంటాం. మేము పేద/ఆధారపడే మనస్తత్వాన్ని కలిగివుంటాం. ఎలాంటి మార్పూ ఉండదు.* | దేవుడు మాకిచ్చినదాన్ని ఉపయోగించి ఇతరులను మేము ఆశీర్వదిస్తే, దేవుడు మమ్మల్ని ఆశీర్వదిస్తాడు. | *మేము దాతృత్వం కలిగి, మాకు చేతనైనంతగా ఇతరులను దీవిస్తాం. మేము దేవుని ఆశీర్వాదాలను పొందుతాం.* |
| కొందరు ఇతరులకంటే మెరుగైనవారు. | *మేము మారడానికి ప్రయత్నించం. మాకంటే దౌర్భాగ్యస్థితిలో ఉన్నవారిని మేము పట్టించుకోం.* | ప్రతి వ్యక్తి దేవునిచే ప్రత్యేకంగా చేయబడ్డాడు. | *మేము ప్రతి వ్యక్తిని ప్రేమతో సాకుతాం. వారి సమస్యలు మాత్రమే కాక, వారి విలువ, వారి సామర్థ్యం కూడా చూస్తాం.* |
| సువార్త సందేశం కేవలం మా ఆత్మీయ జీవితాలనే ప్రభావితం చేస్తుంది. | *మేము మారడానికి ప్రయత్నించం. మేము భౌతికంగా, మానసికంగా, సామాజికంగా అలాగే ఉంటాం. మేము పేదవాళ్ళగానే ఉంటాం.* | యేసు, కేవలం ఆత్మీయమైన విషయాలు మాత్రమే కాక, జీవితంలోని అన్ని విభాగాలను దేవునితో సమాధానపరచడానికి మరణించాడు. | *మేము కేవలం ఆత్మీయంగానే కాక భౌతికంగా, మానసికంగా, సామాజికంగా ఎలా ఎదగాలని యేసు కోరుతున్నాడో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తాం.* |

**నివేదించే సమయం**

మీ సమాజంలోని ప్రతిఒక్కరూ అబద్ధాలను కాక సత్యాన్ని నమ్మితే, ఎలాంటి మార్పువస్తుందో ఊహించండి.

- మీ సమాజం మెరుగైనదిగా మారుతుందా లేక మరింత చెడిపోతుందా?
- మీ సమాజం దేవుడు కోరుకునేదిగా మారుతుందా లేక తక్కువస్థాయికి మారుతుందా?

క్లాసంతా కలసి, మన ప్రాంతంలో ఉన్న అబద్ధాల శక్తిని దేవుడు నశింపచేసి, ఆయన సత్యంతో మన మనస్సులను నింపడానికి సహాయం చేయమని ప్రార్థించడానికి కొంత సమయం గడుపుదాం.

## ఈ అబద్ధాలనుండి మనం ఎలా బయటపడగలం?

**పెద్ద బృందంతో చర్చ**

యోహాను 8:31–32 చదవండి: యేసు తనను నమ్మిన యూదులతో, '*మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును*' అని చెప్పాడు.

- సత్యాన్ని మనం ఎలా తెలుసుకోగలం?
- సత్యం మనలను ఏమి చేస్తుంది? (మనలను దేనినుండి స్వతంత్రులను చేస్తుంది?)

మనం సాతాను అబద్ధాలనుండి స్వతంత్రులం కావాలని ఆశిస్తే దేవునినుండి వచ్చే సత్యం మనకు కావాలి. క్రైస్తవులను సర్వసత్యంలోనికి నడిపించే సత్యుడైన ఆత్మను ఇస్తానని దేవుడు వాగ్దానం చేసాడు (యోహాను 16:13). సత్యాన్ని మనకు కనుపరస్తాడని మనం దేవునికి ప్రార్థించాలి. దేవుని సత్యాన్ని అర్థం చేసుకోవడానికి మనం బైబిల్ చదవడానికి సమయాన్ని గడపాలి.

## ముగింపు, అన్వయం

ఈరోజు మనం అనేకమైన ముఖ్యమైన సత్యాలను చూచాం. సత్యం మనలను సాతాను అబద్ధాలనుండి విడిపిస్తుందని బైబిల్ చెబుతుంది. కాని దాన్ని మనం ఆచరణలో పెడితేనే అలా జరుగుతుంది. సత్యాన్ని వింటే మాత్రం చాలదు, దేవుడు మనలను ఆశీర్వదించడం ఆరంభించడాన్ని చూడడానికి మనం ఆ సత్యానికి విధేయులవ్వాలి.

ఈ వారంలో మీరు ఆచరణలో పెట్టాలని ఆశించే ఒకటి లేక రెండు సత్యాలు ఏమిటి? ఆ సత్యాలను పాటించినపుడు మీ కార్యాలలో ఎలాంటి మార్పు వస్తుంది? సత్యాలను జ్ఞాపకం ఉంచుకుని, వాటికి విధేయత చూపడానికి దేవుడు సహాయం చేయునట్లు ఆయనకు ప్రార్థించండి.

# పాఠం 7: మీ సమాజాన్ని అర్థం చేసుకోవడం

**ముఖ్యమైన తలంపులు**

1. సమాజాలనుగూర్చి సమాచారాన్ని ఇవ్వడానికి.
2. బృందంలో ఉన్నవారి సమాజాలు మారడానికి విధానాలను ఆలోచించేటట్లు సహాయం చేయడానికి.

**పరికరాలు**

1. ఒక కరెన్సీ నోటు – సామాన్యమైనది, స్థానికంగా వాడేది, తక్కువ విలువది
2. పెద్ద ఖాళీ కాగితాలు కొన్ని
3. వ్రాయడానికి పాత్రలు

## పరిచయం

**పెద్ద బృందంతో చేసేపని**

మన సమాజంలో మార్పు తీసుకురావడంకోసం చేయబోయే తరువాతి పని –మన సమాజాన్ని బాగా పరిశీలించి, మనం ఎదుర్కొనే సమస్యలేమిటో స్పష్టంగా అర్థం చేసుకోవడం. భవిష్యత్తునుగూర్చిన మన ఆశలేవిటో తెలుసుకోవడం.

***నిర్వాహకునికి సూచనలు***: *స్థానికంగా వాడే కరెన్సీ నోట్లలో అందరికీ తెలిసిన తక్కువ విలువగల నోటు తీసికోవాలి.* ***మీరు వాడుతున్న నోటుకు సంబంధించిన ప్రశ్నలుగా ఈ కింది ప్రశ్నలను సరిచేసుకోండి***. *జవాబులు తెలుసుకోవడం కోసం మీరు కింది ప్రశ్నలను ముందుగానే అధ్యయనం చేయాల్సివుంటుంది. ఇలా చేయడానికి ఆ నోటును కొద్దిసేపు పైకెత్తి బృందం వారికి చూపించి, తరువాత ఆ నోటు కింద పెట్టి ఈ కింది ప్రశ్నలను అడగండి. వాళ్ళు ఆ నోటు అంతకుముందు చాలాసార్లు చూసివుంటారు కాబట్టి, చూసింది జ్ఞాపకం చేసుకుని చెప్పాలి. (చాలా ఎక్కువ ప్రశ్నలకు వాళ్ళు సరిగ్గా జవాబులు చెప్పలేకపోవచ్చు.)*

ఇప్పుడు మనం ఒక చిన్న ఆట ఆడబోతున్నాం: (*మీ దగ్గరున్న నోటు గూర్చి వాళ్ళకు చెప్పండి*)

1. 1 అనే సంఖ్య ఆ నోటుమీద ఎన్నిసార్లు కనిపిస్తుంది?
2. ‘‘ఒకటి’’ అనే పదం నోటుమీద ఎన్నిసార్లు ఉంది?
3. నోటుమీద దాని క్రమసంఖ్య ఎక్కడ ఉంది?
4. ఆ క్రమసంఖ్య ఏ రంగులో ఉంది?
5. ఆ నోటు వెనుక ఉన్న జంతువు/బొమ్మ ఏమిటి?
6. ఆ జంతువు/బొమ్మ ఏమి చేస్తున్నది?
7. ఆ నోటు వెనుక ఎంతమంది మనుషులు కనిపిస్తున్నారు?
8. ఆ నోటులో అన్నిటికంటే పైన ఏమి రాసివుంది?

కొన్నిసార్లు కొన్ని వస్తువులు మనకు ఎంత సుపరిచితమైపోతాయంటే దాన్ని మనం పట్టించుకోము. ఈ తరువాత చేసే అభ్యాసాల ఉద్దేశం ఏమిటంటే మన సమాజాన్ని మరలా చూచి, మనం ఎలా సహాయపడగలమో చూడడానికి సహాయపడడానికి.

## కుటుంబాలు

**పెద్ద బృందంతో చేసే పని**

***నిర్వాహకునికి సూచనలు***: *పెద్ద కాగితంమీద 3 బాక్సులు (చతురస్రాలు) గీయండి. వాటికి ‘నిరుపేదలు’ ‘పేదవారు’, ‘ధనవంతులు’ అని పేర్లు రాయండి. ఒక్కొక్క బాక్సులో సరిపోయే కుటుంబం ఎలా ఉంటుందో వివరించమని బృందాన్ని అడగంగి. ఈ కింది విషయాలు పరిగణలోకి తీసుకొని చెప్పమనండి:*

- ఎలాంటి ఇల్లు
- బట్టలు
- ఆహారం
- పశువులు
- భూమి/పొలం
- విద్య
- ఉద్యోగం

*ఇది పూర్తిచేసిన తర్వాత, వారి సమాజంలో ఉన్న ప్రజలు ఈ మూడు బాక్సుల్లో దేనిలో ఎంతమంది ఉన్నారో అంచనా వేయమని క్లాసులో వారికి చెప్పండి.*

ఉదాహరణలు:

| ధనవంతులు | పేదవారు | నిరుపేదలు |
|---|---|---|
| మంచి ఇల్లు, చాలా ఆహారపదార్థాలు, మంచి బట్టలు, టి.వి. ఉంటుంది, బైక్ ఉంటుంది, వైఫై, పశువులు, సోఫా. రోజుకు మూడుసార్లు మాంసాహారం తినేటంత సమృద్ధి. పిల్లలు చదువుకునేందుకు వెళ్ళేటప్పుడు ఆకలితో ఉండరు. | వాళ్ళకు ఇల్లు మాత్రమే ఉంటుంది, ఇంట్లో వస్తువులు ఏమీ ఉండవు. రోజుకు ఒక్కసారి తినేందుకు మాత్రమే ఆహారం ఉంటుంది. కొన్ని బట్టలు ఉంటాయి. చిలకడదుంపల ఆకులు తింటారు. | ఇల్లు కూలిపోయేలా ఉంటుంది. రోజుకు ఒక్కసారి తినేందుకు అన్నం, ఉప్పు ఉంటాయి. వాటితో కలిపి తినడానికి ఏమీ ఉండవు |

.

## సమాజం

**పెద్ద లేక చిన్న బృందంతో చేసే పని**

***నిర్వాహకునికి సూచనలు**: పాల్గొనేవారు కలసి వారి గ్రామం పటాన్ని తయారుచేయమనండి. ఆరుగురికంటే ఎక్కువమంది ఉంటే వాళ్ళను రెండు గుంపులు చేసి, ఒక్కొక్క గుంపువారిని పటం చేయమని చెప్పండి.*

*మీరు వేర్వేరు సమాజాలనుండి అనేకమందికి తర్ఫీదునిస్తుంటే, వారి వారి సమాజాల ప్రకారం వారిని విభజించండి.*

*పటం పూర్తిచేసిన తర్వాత, ఈ కింది విషయాలను వాళ్ళు గుర్తు పెట్టేటట్లు చేయండి:*

*ఎ. ప్రజలకు తాగడానికి నీళ్ళు ఎక్కడనుండి వస్తాయి?*

*బి. స్కూళ్ళు, హాస్పటళ్ళు, బజారులు, ఆరోగ్య కేంద్రాలు, మొ॥నవి.*

*సి. ముఖ్యమైన ఆలయాలు/మతసంబంధమైన ప్రదేశాలు.*

*డి. వంట చేసుకోవడానికి కావలసిన ఇంధనం ప్రజలకు ఎక్కడ దొరుకుతుంది?*

*ఇ. ముఖ్యమైన రోడ్లు.*

*ఎఫ్. మనోరంజనం కోసం ఏర్పాటు చేసిన ప్రదేశాలు*

**సాధారణ పటము**




*ఒకసారి పటం పూర్తయ్యిన తర్వాత, వాటిలో ఏవి భిన్నంగా ఉన్నాయి, ఏవి ఒకేలా ఉన్నాయి అని పోల్చి చూడమనండి. ఒకవేళ వాళ్ళు ఒకే సమాజంనుండి వచ్చినవాళ్ళైతే, ఏమేమి మర్చిపోయారో అడిగి ఆలోచించవచ్చు.*

*ఒకసారి ఈ పటాలు పూర్తయ్యిన తర్వాత, కొద్ది సమయం ప్రార్థనలో గడపమని చెప్పి, వారి సమాజంలో ఏమి చేయడం దేవుని చిత్తమో అడగమనండి. ఇప్పటినుండి 10 సంవత్సరాలలో, దేవుడు వారి సమాజం ఎలా ఉండాలని కోరుకుంటున్నాడో ఆలోచించమని చెప్పండి. దేవుడు అభివృద్ధిని తెస్తే, ఇప్పటినుండి 10 సంవత్సరాల తర్వాత వారి సమాజం ఎలా ఉంటుందో రెండవ పటం గీయమని చెప్పండి. మొదటి పటానికి వాళ్ళు ఏమేమి కలిపారో, ఎందుకో వివరించమని వాళ్ళను అడగండి. వాళ్ళు ఏమేమి మార్చారు? మొదటిపటంతో పోల్చితే అది ఏవిధానాల్లో భిన్నంగా ఉంది? ఒక కాగితంమీద ప్రతి ముఖ్యమైన మార్పును రాసి, సంఘం దాన్ని ఉంచాలి.*

తరువాత పాఠంలో, మనం చేసిన పటాన్ని ఉపయోగించి ప్రేమగల కార్యాలను ఎలా ప్రణాళిక చేయాలో సహాయపడడానికి మనం ఒక అభ్యాసం చేయబోతున్నాం. అయితే ముగించడానికి ముందు ఒక సంఘం, అది ఏమి చేసింది అనే యథార్థగాథను విందాం.

14వ వీధిలో ఉన్న సంఘం చిన్నది, అన్నిటికీ దూరంగా ఉంది. గత 40 సంవత్సరాలలో ఎలాంటి మార్పు లేదు. ఇప్పుడు ఏమైనా ఎందుకు మారుతుంది అనేది వాళ్ళు ఊహించలేకపోయారు. వాళ్ళు తమ పటాన్ని గీయటానికి కూడా సంకోచించారు. తమకు కావాల్సిన ఒక ట్రాక్టర్ లాంటిది దానిలో చూపవచ్చా? ప్రభుత్వం మాత్రమే కట్టగలిగుతుంది అని వారు ఆలోచించే ఒక పెద్ద విషయం – ఒక వంతెన లాంటి దాని సంగతి ఏమిటి? ప్రభుత్వం సంఘాన్ని హింసిస్తుంది కాబట్టి, సంఘం అడిగేది చేస్తుందనడానికి చాలా తక్కువ అవకాశాలు ఉన్నాయి. అయితే, వాళ్ళకు టిసిటి తర్ఫీదు ఇచ్చిన వ్యక్తి ప్రోత్సాహంతో, తమ ''వర్ధిల్లుతున్న'' పటానికి ఈ అసాధ్యమైన కలలను కూడా సంఘం చేర్చింది.

వాళ్ళు ఆ పటాన్ని సంఘం గోడమీద తగిలించారు. సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రతి ఆదివారం వాళ్ళు దేవుని ప్రార్థించారు. నెలకు ఒక్కసారి ఆ పటంచుట్టూ కూడుకొని, తరువాత ఏమి చేయాలో తమకు చెప్పమని దేవుని అడిగేవారు. ఒక స్కూలు భవనం ఆరంభించాలని వాళ్ళకు ఆసక్తి ఉన్నప్పటికీ, ''అప్పుడే కాదు'' అని దేవుడు వాళ్ళకు చెప్పినట్లు అనిపించింది. పటంమీద ట్రాక్టరు ఉంది అని ఎవరో ఎత్తి చూపితే, వాళ్ళు ట్రాక్టరుకోసం ప్రార్థించారు. వాళ్ళు ప్రార్థన చేస్తుండగా, పొలాలకు వెళ్ళడానికి కాలిబాట మాత్రమే ఉంది కాబట్టి అక్కడికి ట్రాక్టర్ వెళ్ళలేదు అని దేవుడు వారికి చూపించాడు. కాబట్టి ఆ కాలిబాటను వెడల్పు చేయాలని సంఘం నిర్ణయించుకుంది. దారి వెడల్పు చేయడంతో వాళ్ళు కోసిన పంటలను భుజాలమీద మోసుకు వెళ్ళకుండా ఒక బండికి మోటర్‌సైకిల్ తగిలించి బజారుకు తీసుకువెళ్ళగలిగారు. కాబట్టి ఆ సంవత్సరం గ్రామంలోనివారంతా చాలా ఎక్కువ పంట కోయగలిగారు. గ్రామంలోని వారంతా తమకు వచ్చిన అదనపు లాభంలోనుండి సంఘానికి కృతజ్ఞతగా ఇచ్చిన కానుకలు ఒక ట్రాక్టరు కొనడానికి సరిపోయాయి!

వాళ్ళు కూడుకుంటూ, ప్రార్థిస్తూ, వాళ్ళ పటాన్ని చూస్తూ, తరువాత ఏమి చేయాలా అని ఆలోచిస్తూ ఉన్నారు. తాము కలలు కన్న అనేక పనులు అంటే బావులు, టాయ్‌లెట్లు, ఇళ్ళు బాగుచేసుకోవడం వంటివి పూర్తిచేసారు. తాము ఎన్నడూ ఊహించని పనులు –అంటే ఒక వంతెన కట్టడం, వంటివి కూడా చేపట్టారు. అయినా స్కూలు మాత్రం లేదు. అప్పుడు హఠాత్తుగా ఒకరోజు ప్రభుత్వంవారు వచ్చి ఒక సుందరమైన స్కూలు కట్టారు! ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, వాళ్ళు తమ పటంమీద గీసిన చోటనే స్కూలు కట్టారు! ఐదు సంవత్సరాల తర్వాత, వాళ్ళ ప్రయాస, దేవుడు దాన్ని అభివృద్ధిచేసినందున, వాళ్ళు పటంమీద గీసినవన్నీ పూర్తిచేసారు. వాళ్ళు ఇప్పటికే తమ పొరుగున ఉన్న సమాజాలకు వెళ్ళి వాళ్ళకు కూడా సహాయం చేస్తున్నారు.

## ముగింపు, అన్వయం

మీరు పటాలమీద గీసిన మార్పులు అసలు ఎప్పటికైనా చూడగలం అని నమ్మడం కూడా కష్టం కావచ్చు. కాని దేవుడు శక్తిమంతుడు, మనమాయనకు విధేయులమైనకొద్దీ ఆయన మనలను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాడని మనకు తెలుసు.

పైన పేర్కొన్న సంఘంలాగానే మీరు కూడా మీ పటాన్ని ఉండాలని మేము కోరుతున్నాం. దాన్ని గోడమీద తగిలించి, మీ సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రతి వారం ప్రార్థించండి. తరువాత ఏమి చేయాలని కోరుతున్నాడో చూపమని దేవుని అడగండి. ఆయన మిమ్మల్ని నడిపించే విధానంతో దేవుడు మిమ్మల్ని ఆశ్చర్యపరచవచ్చు. గుర్తుంచుకోండి, ఆయన మార్గాలు ఎల్లప్పుడూ మెరుగైనవిగానే ఉంటాయి.

మనం వెళ్ళడానికి ముందు, మన పటాలపై ప్రార్థించడానికి కొన్ని నిమిషాలు తీసుకుందాం. మనం చూడాలనుకున్న మార్పులను తీసుకురావడానికి దేవుని జ్ఞానంకోసం అడుగుదాం. తరువాత పాఠంలో మన సమాజంలో మార్పు తీసుకురావడం ఎలా ఆరంభించాలో ప్రణాళిక చేయడం నేర్చుకుందాం.

# పాఠం 8: తరువాత వేయాల్సిన అడుగులు

**ముఖ్యమైన తలంపులు**

వారి సమాజంలో మార్పులు తీసుకురావడానికి ప్రణాళిక తయారు చేయడం ఆరంభించడం.

**పరికరాలు**

1. గత పాఠంనుండి 3 రకాల కుటుంబాలు
2. గత పాఠంలో తయారు చేసిన పటాలు
3. ఖాళీ కార్డులు
4. ఒక మార్కర్, పెన్ లేక పెన్సిల్

## పరిచయం

గత పాఠంలో మన సమాజాలలోని అనేక అవసరాలను చూచాం. తరువాత చేయాల్సింది ఏమిటంటే, మన సమాజాలలో మార్పును తీసుకురావడానికి ఏ అవసరాలతో ఆరంభించాలి అని నిర్ణయించుకోవడం.

## పనుల ప్రాధాన్యత

**పెద్ద లేక చిన్న బృందంతో చేసే పని**

***నిర్వాహకునికి సూచనలు:***

1. ధనవంతులు, పేదలు, నిరుపేదలు అనే మూడు రకాల కుటుంబాలను జ్ఞాపకం చేసుకోండి. ఈ కుటుంబాలలో జరగాలని మీరు చూస్తున్న మార్పులనుగూర్చి ఆలోచించండి. ఒక్కొక్క మార్పును ఒక కార్డుపై రాయండి.
2. సమాజాలను గీసిన పటాలను చూచి, కార్డులమీద రాసిన మార్పులు దానిపై రాయండి.
3. కార్డులన్నీ ఒకచోట పెట్టండి. వాటిని చూచి, వాళ్ళు చూడాలనుకున్న మార్పులు ఇంకా ఏమైనా రాయాల్సి ఉన్నదేమో పరిశీలించమని క్లాసులో వారికి చెప్పండి.
4. కార్డులన్నీ – అతి ముఖ్యమైనవి, ముఖ్యమైనవి, అంతగా ముఖ్యం కానివి అనే మూడు గుంపులుగా విభజించండి.
    - అతి ముఖ్యమైనవి అనే కార్డులపై మూడు గీతలు పెట్టండి.
    - ముఖ్యమైనవి అనే కార్డులపై రెండు గీతలు పెట్టండి.
    - అంతగా ముఖ్యం కానివి అనే కార్డులపై ఒక గీత పెట్టండి.
5. కార్డులన్నీ మరలా కలిపి, ఆ సమస్యను పరిష్కరించడం ఎంత సులువు అనే క్రమంలో వాటిని విభజించమని క్లాసులో వారికి చెప్పండి. సులువుగా పరిష్కరించవచ్చు, ఫర్వాలేదు పరిష్కారం చేయవచ్చు, పరిష్కరించడం చాలా కష్టం అనే క్రమంలో పేర్చమనండి.
    - సులువుగా పరిష్కరించవచ్చు అనే కార్డులపై 3 గీతలు పెట్టమనండి.
    - ఫర్వాలేదు పరిష్కారం చేయవచ్చు అనే కార్డులపై 2 గీతలు పెట్టమనండి.
    - పరిష్కరించడం చాలా కష్ట అనే కార్డులపై 1 గీత పెట్టమనండి.
6. 6 గీతలు ఉన్న కార్డులన్నీ తీసుకోండి (6 గీతలు లేకపోతే 5 గీతలు ఉన్న కార్డులు). వీటిపై అతి ముఖ్యమైనవి, సులువుగా పరిష్కరించగలిగే మార్పులు ఉంటాయి.
7. ఈ కార్డులనుండి మీరు ఆరంభించాలనుకునే ఒకటి లేక రెండు కార్డులు ఎంచుకోండి.

## ఒక ప్రేమగల కార్యాన్ని ప్రణాళిక చేయడం

మనం దృష్టిపెట్టాల్సి మొదటి విషయాలను మనం ఎంచుకున్న తర్వాత చేయాల్సింది ప్రేమగల కార్యం చేయడానికి ప్రణాళిక!

***నిర్వాహకునికి సూచనలు***: *కరదీపిక 1 నుండి ప్రేమగల కార్యం ప్రణాళిక చేయడానికి వేర్వేరు దశలను అనుసరించి బృందం వారు ఒక ప్రణాళిక చేయడానికి నడిపించండి. ఈ పాఠం ముగిసేసరికి వాళ్ళు చేసే ఒక పని, దాన్ని చేసే సమయాన్ని నిర్ణయించుకోగలగాలి.*

**ప్రేమగల కార్యం చేయడానికి వేర్వేరు దశలు**

1. ప్రార్థన – *ఆలోచనలకోసం, బృందంవారి ఆలోచనలు, మాటలు ఎలా నడిపించబడాలో అని దేవుని అడగండి.*
2. ఒక కార్యాన్ని ఎంచుకోవడం – మనం ఏ పనితో మొదలుపెట్టాలో ఇప్పటికే గుర్తించాం. మనం ప్రార్థిస్తుండగా ఈ అవసరతను ఎలా తీర్చాలో దేవుడు ఏమైనా ఆలోచనలు ఇచ్చాడా? (*చెప్పడానికి, చర్చించడానికి సమయం ఇవ్వండి. బృందం ఏమి చేయాలని దేవుడు నడిపిస్తున్నాడో దాని విషయమై అందరూ కలసి ఏకీభవించండి.)*
3. ఒక ప్రణాళిక సిద్ధం చేయండి – *కింద ఇచ్చిన ప్రశ్నలను చర్చించండి. సాధ్యమైతే, మీరు మర్చిపోకుండా ఉండేందుకు ఒకరిని జవాబులన్నీ రాయమని చెప్పండి.*
    - మీరేమి చేయబోతున్నారు?
    - ఏయే వనరులు కావాలి? అవి ఎక్కడనుండి వస్తాయి? ఎవరు వాటిని తెస్తారు?
    - మీరు ఎవరికి సహాయం చేయబోతున్నారు?
    - సహాయం చేయడానికి ఎవరు పాల్గొంటున్నారు? అందరినీ ఆహ్వానించేవారు ఎవరు?
    - అది ఏ రోజున చేయబోతున్నారు?
4. ప్రార్థన – *ఆ పని పూర్తిచేయడానికి, మంచి ఫలితాలు రావడానికి సహాయం చేయమని దేవుని అడగండి. ఆయన నామం మహిమపరచబడునట్లు ప్రార్థించండి.*

5వ దశ మీరు ప్రణాళిక చేసిన కార్యం చేయడం. మరలా మనం కూడుకున్నపుడు, 6వ దశ –నివేదించే సమయం– చేద్దాం.

## ముగింపు

అభినందనలు! మనం సత్య కేంద్రిత రూపాంతరంలోని మూడవ కరదీపికను ముగించాం! మనం అనేక ముఖ్య సత్యాలను నేర్చుకున్నాం కదా! మీరు వెళ్తుండగా, రూపాంతరం తెచ్చేది కేవలం సత్యాన్ని వినడం మాత్రమే కాదుగాని దానికి విధేయత చూపడం అని గుర్తుంచుకోండి. మన సమాజంలో ఉన్న సత్యాలు, ఏ ప్రేమగల కార్యం చేయాలి అని దేవుడు చూపించాడు కాబట్టి, ఇప్పుడు మనం వెళ్ళి దానికి విధేయత చూపాలి. వచ్చేసారి మీతో సమయం గడపడానికి, ఈ పాఠాలను ఆచరణలో పెట్టినప్పుడు దేవుడు ఏమి చేసాడో వినాలని ఆశతో ఎదురు చూస్తూ ఉంటాను!